# గృహిణీ ప్రణయం

## ప్రాచీన గాథాలహరి

౧

బాలచంద్రిక ప్రాసాదాంగణంలో నిలబడి భర్త ఇందుశర్మ రాకకోసం ఎదురుతెన్నులు చూచింది. ఎంతసేపు నిరీక్షించినా అతడింటికి తిరిగివచ్చే జాడ పొడగట్టలేదు.

ప్రతిదినము సాయంకాలవేళ అతడు ప్రతిష్ఠాన నగర ప్రాకారం ఒరుసుకుని ప్రవహించే గోదానదీ తీరానికి వాహ్యాళికి వెడుతూనే ఉంటాడు. ప్రతిదినము ఆమె అతనికి ఉత్తరీయం అందించి ఎంతో అప్యాయంగా "మళ్ళీ ఎప్పుడు తిరిగి వస్తారు?" అని అడుగుతూనే ఉంటుంది. ప్రతిదినము అతడాలస్యంగా భవంతిని చేరుకుంటూనే ఉంటాడు.

ఆనాడుకూడా బాలచంద్రిక అతనికి పాముకుబుసంవంటి సన్నని ఉత్తరీయం అందించింది: "ఎన్నిసారులు చెప్పినా మీ రెలాగా ఆలస్యంగానే వస్తారు. అయినా అలవాటుకొద్దీ అడుగుతున్నాను. ఈవేళయినా కొంచెం తొందరగా ఇంటికి దయచేస్తారా?"

అతడా మాట తిన్నగా వినిపించుకోకుండానే అలాగే అన్నట్టుగా తల ఊచి తొందర తొందరగా రాజవీథిలో పడి అదృశ్యుడైనాడు. రోజూ తిరిగివచ్చే వేళకైనా అతడింటికి చేరుకోలేదు.

ప్రతిష్ఠాన నగర రాజవీథులలో క్రమక్రమంగా జనసమ్మర్దం అణిగిపోయింది అప్పుడప్పుడు దూర దూరంగా దేవాయతన ఘంటాధ్వని మాత్రమే వినిపించింది. అక్కడక్కడ ఋషిపత్నులు చెట్లకొమ్మల్లో కదిలాడుతున్న సవ్వడిమాత్రమే అస్పష్టంగా స్ఫురించింది. అయినా ఇందుశర్మ ఇంటికి చేరుకోలేదు.

బాలచంద్రిక ప్రాణం విసిగిపోయింది. భవంతి గుమ్మందిగి రెండడుగులు వేసి వీథి మలుపు కూడా పరిశీలించి చూచింది. ఎక్కడా ఇందుశర్మ జాడ కనబడలేదు.

ఆకాశంలో రోహిణీ చంద్రులిద్దరు చుక్కల పొదరిండ్ల పక్కన హేలగా విహరిస్తూ హాయిగా నవ్వుకొంటున్నారు. ఆ నవ్వు వెన్నెలలు నగర రాజవీథులలో పలచ పలచగా ప్రవహించాయి.

బాలచంద్రిక ఇంకొక్కమారు వెనక్కి తిరిగి చూచి లోపలికి వెళ్ళిపోవాలని నిశ్చయించింది భవంతి లోపలికి వెళ్ళిపోతూ ఒక్కమారు వెనక్కి తిరిగి చూచింది. ఎవరో దూరంనించి తొందర తొందరగా నడిచి వస్తున్నారు.

ఆ నడక తీరంతా ఇందుశర్మదే. అనుమానమేమీ లేదు బాలచంద్రిక నేత్రాలతనిని చూడగానే రెల్లుపువ్వుల్లా మెరిశాయి అతడు భవంతి సమీపించేవరకు ఆమె అలాగే నిలబడిందిగాని వెంటనే తన పడకగదిలోనికి వెళ్ళిపోయి తలకట్టుకుని పడుకుంది

ఇందుశర్మ గుమ్మంలో అడుగుపెట్టాడు అతని కెదురుగా వృద్ధపరిచారిక నిజ్జిక మాత్రమే కనిపించింది: దానితో అతడు బాలచంద్రిక కోపగించి ఉండవచ్చునని గ్రహించాడు. అయినా ఏమీ ఎరగనట్టుగా వెన్నెలలో ఒక తిన్నెమీద కూర్చున్నాడు. అంతేగాని పక్కనే శయ్యాగారంలో పవళించిన బాలచంద్రికను పలకరించనైనా పలకరించలేదు.

కొంతసేపటికి బాలచంద్రిక రుసరుసలాడుతూ లేచివచ్చి అతనికి అన్నం వడ్డించింది. భోజనశాలలో ఆమె అందెలతోపాటు కలశాలు, జలపాత్రికలు మొదలైనవన్నీ ఖంగు ఖంగున మాగు మోగుతూ భోజనశాల అంతటా అటూ ఇటూ పరుగులిడుతున్నాయి ఆ ధోరణి అంతా గ్రహించి ఇందుశర్మ ఆనాడేదో పెద్ద ఝంఝూమారుతం చెలరేగనున్నదని గ్రహించాడు. ఐనా నిగ్రహం అవలంబించి అలాగే ఆ తిన్నెమీద కూర్చుని ఆకాశంలో శిరోనక్షత్రంకేసి పరిశీలించి చూచాడు. ఆరోజుల్లో నడినెత్తిమీదికి వచ్చిన నక్షత్రాన్నిబట్టి పొద్దుకట్టడం ఒక పరిపాటి అప్పటికించుమించుగా అర్ధరాత్రికావచ్చిన విషయం అతనికప్పుడే స్ఫురించింది.

బాలచంద్రిక ఇందుశర్మ కూర్చోడానికి ఒకపీట, సుఖంగా ఆనుకోడానికి ఇంకొక పీట అమర్చి పక్కనే బంగారు జలపాత్ర, ఉద్ధరిణి ఉంచింది పెడముఖం పెట్టి అంటీ అంటనట్టుగా పిలిచించి :

"వడ్డన అయింది రండి.! అన్నం చల్లారిపోతుంది!"

ఇందుశర్మ లేచివచ్చి పీటమీద కూర్చుని భోజనం మొదలుపెట్టాడు ఒకమారు కన్నెత్తి ఆమెవైపు చూచాడు:

"తలకు కట్టుకట్టుకున్నట్టున్నావే! ఏమైనా తలనొప్పిగా ఉందా?"

అని మళ్ళీ ఆమెవైపు చూడలేదు!

"నాతలనొప్పి కేమిలెండి! ఇది ఒకనాటితో పోయే తలనొప్పా! ఏమన్నానా? ఇది ఎప్పుడూ ఇలాగఉండేదే!" అని ఆమె నెయ్యిగిన్నె కొంచెం ఎక్కువగా అతని అరిచేతిమీదికి వంచింది.

ఇందుశర్మ "చాలు! చాలు!" అని గట్టిగా అరిచాడు:

"పొద్దస్తమానము ఇరుగుపొరుగువారందరితోను కలకలలాడుతూనే ఉంటావు! అదేమి పాపమోగాని నన్ను చూడగానే బయలుదేరతాయి నీ కెక్కడలేని ధుమధుమలూను!"

"నా ధుమధుమలే కనబడతాయిగాని- మీ రింత అపరాత్రివేళ దాకా ఇంటికి చేరుకోకపోవడం బాగుందా?"

ఆపైన గద్గదభారంవల్ల బాలచంద్రిక మాట్లాడలేకపోయింది.

"నేనింక వాహ్యాళికైనా వెళ్ళకుండా మసిగడియలు ఇంట్లోనే పడి చావాలన్నమాట! అంతేనే నీవనేమాట?"

అని ఇందుశర్మ రుసరుసలాడుతూ ఆమెకేసి చూచాడు. ఈమారు బాలచంద్రిక నిలదీసి అడిగింది.

"నిజంగా చెప్పండి! మీ రింతవరకు గోదాతీరంలోనే ఉన్నారా?"

"లేను! ఆ తరనాటి చంద్రరేఖ నృత్యం

## గృహిణీ ప్రణయం

చూడడానికి కూడా వెళ్ళాను. ఏం వెడితే తప్పా?"

"తప్పని ఎవరన్నారు? పోనీ ఈ రాత్రి అంతా అక్కడే గడిపి వెయ్యలేక పోయినారూ? ఇంత శ్రమపడి ఇంటికెందుకు వచ్చారు?"

బాలచంద్రిక కంఠం మళ్ళీ గద్గదిక భారంతో ఒణికిపోయింది.

"పొరబాటే జరిగింది. ఇంక రేపక్కడే ఉండిపోతానులే!" అన్నాడు ఇందుశర్మ. అంతేగాని తానాలస్యంగా ఇంటికి చేరుకున్నందుకు నొచ్చుకోనైనా నొచ్చుకోలేదు. పోనీ మాటవరసకైనా ఇకనించీ ఆలస్యంగా ఇంటికి రానని కూడా అనలేదు. పైగా ఆ మరునాడసలు ఇంటికే రానని బెదిరించాడు! ఆ బెదిరింపుతో ఆమె రోషం బాగా రెచ్చిపోయింది:

"చిన్నప్పటినించీ పదిమంది బలగం ఉన్న ఇంటిలో పుట్టి పెరిగాను. దిక్కూ దిక్కూ మంటూ నే నొక్కత్తినీ ఈ ఇంటిలో ఉండలేను!"

అని బుసి బుసి దీర్ఘాలు ప్రారంభించి మరికొంచెం అన్నం వడ్డించింది. కొటుకతో నలబడిన ఆమె కన్నీటిచుక్క అతని మోచేతిపై పడింది:

"ఉండలేకపోతే మీ పుట్టింటికి వెళ్ళిపో! నిన్నిక్కడ ఉండమని ఎవరైనా బలవంతం చేశారా?"

"మీ కంత బరువైతే అలాగే వెళ్ళిపోతానులెండి! నా కెవరు దిక్కు, దివాణము లేరనుకున్నారా?"

అని అంతకన్నా రెట్టించి కవ్వించింది బాలచంద్రిక. అయినా అంతటితో ఆమె లోలోపలి ఉక్రోషము, ఉడుకుబోతుదనము చల్లారలేదు. తిరిగీ బుడి బుడి దీర్ఘాలు ప్రారంభించింది:

"మీ అశ్రేయ పౌరుషేయాలు మంచివి కావని మా నాయనగారు నెత్తినోరు బాదుకుని మొత్తుకుంటూనే ఉన్నారు. అయినా మా అమ్మ ఆ మాట పెడచెవిని బెట్టి చివరికి నా గొంతుక కోసింది! ఇప్పుడిక ఏమనుకుంటే మాత్రం ఏంలాభం?"

అని పైట చెరగు ముఖంమీదకప్పుకొని ఏడ్చింది.

ఆమె తమవంశం, ఆశ్రేయ పౌరుషేయాల ప్రసంగం ఎత్తడంతో ఇందుశర్మకు ఒళ్లు మండిపోయింది.

"ఎప్పుడూ శుభమల్లే భోజనాల వేళ ఒక పేగోల! ఇలాంటి ఏడుపుగొట్టు మొహాలు ఇంట్లో ఉంటే దరిద్రదేవత ఇనపగజ్జలు కట్టుకుని తాండవిస్తుంది కూడాను."

అని తినీతినక అన్నం ముందుకు తోసివేసి ఉత్తరాపోశనమైనా పట్టకుండా దిగ్గున లేచి నిలుచున్నాడు. అంతలో బాలచంద్రిక ఏడుస్తూ అతనిని కాళ్ళా వేళ్ళాపడి ఎంతో దీనంగా ప్రతిమాలింది:

"పోనీలెండి! మీ యిష్టం వచ్చినప్పుడే ఇంటికివద్దురుగాని! ఇంకెప్పుడూ ఆ ప్రసంగం ఎత్తను! నా మాట వినండి! భోజనం మానకండి! భోంచేసి మరీ వెళ్ళండి!"

అని ఆ విధంగా ఎంత బతిమాలినా ఇక అతని మనస్సు తిరగలేదు. చివరి కామె అతని పాదాలు రెండూ పట్టుకుని ఎంతో జాలిగా బతిమాలింది. అయినా అతడొక్క అంగలో ఆమెపట్టు విడిపించుకొని చరచరా వీధి గుమ్మం దాటి రాజవీధిలోపడి ఎక్కడికో వెళ్ళిపోయాడు.

౨

బాలచంద్రిక అక్కడే కూలబడిపోయింది. లేచి ప్రాంగణంలోనికి వెళ్ళి చూచేసరికి దూరదూరంగా అతని ఆకృతి కొంచెం చూచాయగా పొడగట్టింది. అంతవరకు ఒక మూల కూర్చుని కునికిపాట్లు పడుతున్న విజ్జిక ఆ గందరగోళం విని లేచి అతనితో ఏమో చెప్పబోయిందిగాని అంతలోనే ఇందుశర్మ రాజవీధిలోపడి ఎక్కడికో వెళ్ళిపోయాడు.

బాలచంద్రిక ఉసూరుమని తిరిగివచ్చి ఒక మూలగా కూలబడిపోయింది. విజ్జిక నెమ్మదిగా ఆమె దగ్గిరికి వచ్చింది.

"ఏమిటమ్మా ఈ గందరగోళం అంతా?" అని ఎంతో ఆప్యాయంగా అడిగింది.

"ఆఁ ఏముంది? ఎవరికైనా ఉన్నమాటంటే ఉలుకెక్కువౌతుంది. 'ఇంత ఆలస్యంగా వచ్చారేమండీ' అంటే తినీ తినీ అన్నం విడిచిపెట్టి వీధిలోకి వెళ్ళిపోయారు!"

అని బాలచంద్రిక పెడమొహం పెట్టుకుని కూర్చుంది.

"ఇంతటి చిత్రం నేనెక్కడా చూడలేదమ్మా! పొద్దస్తమానమూ ఆయనకోసం పడిగాపులు పడి కూర్చుంటావు! ఆయన ఇంటిలో అడుగుపెట్టేసరికి ఏదో చిలిపికజ్జా పెట్టుకుని కూర్చుంటావు!"

"ఇంతకీ నీవుకూడా ఈ తప్పంతా నాదే నంటున్నావన్నమాట!... అవునుమరి! తమర్ని నే నొక్క క్షణమైనా విడిచిఉండలేనని గ్రహించేగదా! ఆయన నన్నీ విధంగా ఏడిపించుకు తింటున్నారు! కాళ్ళా వేళ్ళా పడి బ్రతిమాలుకునేవారిని చూస్తే ఎవరికైనా అలుసే!"

అని బాలచంద్రిక పైటచెరగు ముఖంమీద కప్పుకుని మళ్ళీ పసిపాపలా వెక్కి వెక్కి ఏడ్చింది.

ఆ దుఃఖం చూచేసరికి విజ్జిక మనసు వెన్నపూసలా కరిగిపోయింది. ఆమెకు దగ్గరగా వెళ్ళి చేతితో తల నిమిరింది:

"ఇదుగో! ఇలా చూడు! ఇలాంటి చుట్టు చెంగావి చీరంటే ఆయనకెంతో ఇష్టమని ప్రత్యేకంగా ఇది ధాన్యకటకం నించి తెప్పించుకొన్నావుగదా! కొటుక కన్నీటితో ఈ చీర చెరగంతా ఎలాగ మాసిపోయిందో చూడు! ఇప్పుడిక కంటనీరు పెట్టుకుంటేమాత్రం ఏమిలాభం చెప్పుతల్లీ!"

బాలచంద్రిక చీర చెరగు ముఖంమీదనించి తియ్యలేదు. అలాగే కుములుతూ కూర్చుంది. విజ్జిక మళ్ళీ బతిమాలింది:

"నే నొకమాట చెబుతాను గాని కాస్త కస్సూ బుస్సూ మనకుండా వినిపించుకుంటావా?"

బాలచంద్రిక చీర చెరగు ముఖంమీద నించి తొలగించి, కళ్ళెత్తి నిశ్చలంగా ఆమెవైపు చూచింది. రెండు కన్నీటి చుక్కలామె చెక్కిళ్ళపై నెమ్మదిగా జారాయి. విజ్జిక మొదలు పెట్టింది:

"ఆడది తిరిగి చెడిందనీ, మగవాడు తిరక్క చెడ్డాడనీ ఒక సామెత చెబుతారు! ఆ సామెత ఎప్పుడైనా విన్నావా?"

"ఆయన కంతటి తల మీరి పోయే రాచకార్యాలేమి ఉన్నాయి? ఏదో మామగారు పుష్కలంగా సంపాదించిన ముడిమాన్యాలున్నాయిగా!... ఇక ఎంతసేపు చంద్ర


దేశసౌభాగ్యానికి జాతీయ ప్రోత్సాహము ఎంతో అవసరం

అలాగే ఆంధ్రాభ్యుదయానికి ఆంధ్ర సంస్థలను ఆంధ్రులు
ప్రోత్సహించుటకూడా చాలా అవసరం.
ఎల్లవేళలా మీఆరోగ్య రక్షణకు వలయు సమస్తమందులను
సరసమైన ధరలకు విక్రయించు ఏకైక
ఆంధ్ర సంస్థ

స్వామి సన్స్

మందుల వ్యాపారులు

ఆబిడ్ రోడ్డు, హైదరాబాదు, (దక్కన్.) ఫోన్: 5498

రేఖ నృత్యమనీ, చంపక వీణాగానమనీ ఊరంతా బలాదూరు తిరగడమేగాదా వారికి దక్కేదేం? ఏం కొత్త పొద్దుందని ఇంటికి చేరుకోకూడదూ?"

"చేరుకోవలసిందే మరి!......ఇంతకు పూర్వం ఎప్పుడైనా ఆలస్యంగా వచ్చారా? ...ఇదిగో ఈ చంద్రరేఖ నృత్యోత్సవాలతో మరీ తెగను మీరిపోయారు."

"పోతారు! తెగను మీరిపోతారు! నక్కిన పేనులా మాటాడకూరుకుంటే సరి. అందరూ తెగను మీరిపోతారు!"

విజ్జిక ఒక్క నిట్టూర్పు విడిచిపెట్టింది:

"మాటాడకూరుకోక ఏంజేస్తాం తల్లీ! మగవారు మహారాజులు! ఏదేనా వయస్సు ముమ్మరంలో కొంచెం శృంగారచేష్టలు చేసినా చూసీ చూడనట్టూరుకోవాలి గాని సంసారం రొష్టు చేసుకుంటే ఎలాగ తల్లీ!"

ఆ ఉపదేశంతో బాలచంద్రిక తోక తొక్కిన తాచులా కస్సుమని లేచింది:

"నీవీ వేళ నాకోసమని ప్రత్యేకంగా ధర్మపన్నాలేకరువు పెడుతున్నావు గాని నీ చిన్నతనంలో ఇలాగే నోరు మూసుకుని కూర్చున్నావా?"

"అయ్యో! రాత! ఇంకా మెల్లిగా అడుగుతున్నావా తల్లీ! మా ఆయన ఇంటికి ఇంకొక వగలాడినికూడా తోడుకువస్తే ఇద్దరి పాదాలు కడిగి ఆ నీళ్లు నెత్తిమీద చల్లుకొన్నాను! ఆ మహారాజును లొంగదీసుకోవడానికి నేనెన్ని పాట్లుపడ్డానో నీకేం తెలుసు!"

"చాల్చాలు! నాకవేమీ తెలియక్కరలేదులే! చాలించు నీ సొద! నేనిక ఇలాగే నక్కినపేనులా ఇక్కడే పడిఉంటాననుకుంటున్నావా? తెల్లవారేసరికి మా నాయనగారింటికి వెళ్ళిపోతాను! ఇలాంటి ఈసడింపులు పడడానికి నా కర్మం ఏం కాలిందీ?"

ఆ సమాధానం విని విజ్జిక నిర్ఘాంతపోయింది. కోపం వస్తే బాలచంద్రిక అనుకున్నంత పనీ చేసి తీరుతుందని ఆమెకు తెలుసును. అందుచేత రాబోయే ప్రమాదం ఆమెకు తెలియజెయ్యడం మంచిదని నిశ్చయించింది:

"ఇదిగో నీవింకా చిన్నదానవు! మగవారి సంగతి నీకింకా తిన్నగా తెలియదు. ఈ విషమ సంధిలో పుట్టింటికి వెళ్లావంటే చంద్రరేఖ దర్జాగా అయ్యన్ని తన వలలో వేసుకుంటుంది. ఆయన తిన్నగా దానిఇంటికే వెళ్ళిపోతారు. ఆపైన నీయిష్టం! కొంచెం జాగ్రత్తగా ఆలోచించుకో!"

"పోతేపోనీ! అంత పోయేవాళ్లు బలవంతంగా పట్టుకుంటే మాత్రం ఆగుతారా? ఏమైనా సరే! నేనిక్కడ ఒక్కగడియకూడా ఉండలేను!"

అని బాలచంద్రిక మళ్ళీ బుడి బుడి దీర్ఘాలు ప్రారంభించింది. ఆసందర్భంలో ఏమి చెప్పినా ఆమె వినేస్థితిలో లేదని విజ్జిక గ్రహించింది.

"పోనీ అల్లాగే వెళుదువు గానిలే. లేచి రెండు మెతుకులు నోట్లో వేసుకో. నా మాట విను."

అని ఎన్నోవిధాల బతిమాలింది. బాలచంద్రిక చీర చెరగువటికటికి నేలమీదపరుచుకుని పడుకుంది. అంతేగాని విజ్జిక ఎంత బ్రతిమాలినా లేవలేదు. ఆమె చెక్కిళ్లనుంచి ప్రవహించిన వేడికన్నీటితో పైట చెరగు చాలాభాగం తడిసిపోయింది

ఇక చెప్పేకొద్దీ ఆమె మరింత ముదిరిపోవడం తప్ప మరేమీ ప్రయోజనం లేదని విజ్జిక వెంటనే గ్రహించివేసింది. ఆమె దీనస్థితి చూచి ఒకవేడి నిట్టూర్పు విడిచిపెట్టింది. తానుకూడా వట్టి కటిక నేలమీదే కొంగు పరుచుకుని ఆమెకు సమీపంలోనే మేను వాల్చింది. విజ్జిక కానిపోనిగాథ తలుచుకుంటే ఎంతసేపటికీ నిద్రపటలేదు. కాని బాలచంద్రిక దుఃఖభారంతో కుమిలిపోతూ కొంతసేపటికల్లాగే నిద్రపోయింది.

## 3

బాలచంద్రిక ధాన్యకటకనగర దండనాయకుడు మహేంద్రపులమావి కనిష్ఠపుత్రిక. పులమావి హాల శాతవాహన చక్రవర్తికి మాతామహులవైపున కొంచెం దూర బంధువు. ఆయన తాత తండ్రులందరు ఆంధ్ర శాతవాహన చక్రవర్తుల కొలువుకూటంలో ధాన్యకటక దండనాయకులుగా ప్రసిద్ధికెక్కిన మహావీరులు.

మహేంద్రపులమావికి మగసంతతి కలగలేదు. పుట్టినవారు ముగ్గురు పుత్రికలే.

మహేంద్ర పులమావి పెద్దపిల్లలిద్దరికీ ధాన్యకటకానికి సమీపంలోనే కొంచెం సామాన్యమైన సంబంధాలు చూచి సలక్షణంగా వివాహాలు చేశాడు.

మూడోకుమార్తె బాలచంద్రికకు పెళ్లీడు వచ్చేసరికి బాలచంద్రిక తల్లి ఇంకా గొప్పసంబంధం చూడాలని పట్టుపట్టింది. పెద్ద అల్లుళ్లిద్దరు తమవైభవానికి తగిన భాగ్యభోగాలు కలవారు కారనీ, మూడోకుమార్తెకయినా కొంచెం గొప్పసంబంధం తీసుకురావాలన్నీ. అంతవరకు బాలచంద్రికకు వివాహమే చెయ్యవద్దనీ భీష్మించుకుని




## ★ గృహిణీ ప్రణయం ★

కూర్చుంది. ఆ కారణంవల్ల మూడో ముహూర్తం వివాహం కొంచెం ఆలస్యం అయింది.

మహేంద్రపురమూని పెళ్లి ప్రయత్నాలు చెయ్యగా చెయ్యగా చిట్టచివరికి మంచి సంబంధమే కుదిరింది. ఇందుశర్మ తండ్రి కార్తికేయశర్మ ప్రతిష్ఠాన నగరంలో హాల సాతవాహన చక్రవర్తి దగ్గర అమాత్యాధికారం చేపట్టి సర్వసమర్థుడని సాక్షాత్తు చక్రవర్తి మన్ననలే అందుకొన్నాడు. అమాత్యునికిక భాగ్యభోగాల కేమీ కొదవ ఉండదు గదా!

అతని ఏకైక పుత్రుడు ఇందుశర్మకు వరుడు పట్టవలసిన ప్రత్యేక శుభలక్షణాలన్నీ పట్టాయి. పదిమంది పిన్నవారిలో నిలబడితే అతని నందరు చాలా చక్కని వాడని ఎన్నిక చేసి తీరవలసిందే! ద్విజన్ములందరు ఆ రోజుల్లో అభ్యసించే శాస్త్రాలలోనే కాక అతడు అన్వీక్షికి మొదలయిన దండనీతులన్నీ క్షుణ్ణంగా అభ్యసించాడు. పైగా వీణావేణు మృదంగాది గానవిద్యలలో కూడా తగుమాత్రం ప్రవేశం కలిగించుకొన్నాడు.

ఇరవై ఏళ్ళు నిండగానే అతని తండ్రి కాలధర్మం చేశాడు. ఇరవై అయిదో జన్మదినోత్సవం జరగకముందే తల్లి కూడా కాలధర్మం చేసింది. అటు పిమ్మట ఒక ఏడాదివరకు అతడు మేనమామ ఒద్దికలో ఉన్నాడు.

వరాన్వేషణ చేసేవారికిక కావలిసినదేమి ఉంది? అసలే ఏకైక పుత్రుడు. ఆపైన రూపసి. ఆపైన భాగ్యభోగాలతో తుల తూగుతున్నాడు. వివాహం జరిగితే అతని గృహిణీ భాగ్యం పొందిన చిన్నదానికిక అత్తమామల ఒదికలో ఉండవలసిన పెద్ద బెడద కూడా తప్పిపోతుంది. ఆపెబకుచులసలే లేరుగదా! ఇక కావలిసినది ఏమి ఉంది?

ఆ శుభలక్షణాలన్నీ విన్నటువంటి బాలచంద్రిక తల్లి ఆ సంబంధం చేసితీరాలని పట్టుపట్టింది.

అంత పెద్ద సంబంధం చేసే వారితో తుల తూగడం కష్టమని మహేంద్ర పురమూవి కొంచెం తటపటాయించాడు. పైగా కాబోయే వియ్యంకుడు కార్తికేయ శర్మామాత్యునికి కొంతవర వారకాంతా ప్రసక్తి ఉన్నదనీ ఆయన ఆర్జేయ పౌరుషేయూలంతగా ఎన్నదగినవి కావనీ తెలిసింది. మహేంద్రపురమూవి తటపటాయించడానికదీ ఒక ముఖ్య కారణమే. అయితే భార్య పట్టుపట్టడంవల్ల అతని కా సంబంధాని కంగీకరించక తప్పలేదు. అటుపిమ్మట బాలచంద్రిక వివాహం ఎంతో వైభవంగా జరిగిపోయింది

చిన్నప్పటినించీ పెంచినదాది విజ్జికతో కలిసి బాలచంద్రిక ప్రతిష్ఠాన నగరానిక వెళ్లిపోయింది. ప్రాచీనకాలంలో దాసీలను ఆదరణంగా ఇచ్చే ఆచారంవల్ల బాలచంద్రికకు విజ్జికను తనతో తోడుకుపోవడానికి వీలిచ్చింది.

బాలచంద్రిక ప్రతిష్ఠాన నగరానికి వెళ్లిన ఒక ఏడాదివరకు ఆమె జీవితం ఎంతో ఆనందంగా గడిచిపోయింది. ఇందుశర్మ ఎప్పుడూ ఆమెమాట జవదాటి ఎరగడు. వారి అన్యోన్యానురాగం మాచి ఇరుగు పొరుగువారంతా "ఎంత నూతన వధూవరులైతేమాత్రం కొంచెం ఎరమరిక ఉండవద్దూ!" అని ముక్కుమీద వేలు వేసుకొనేవారు. బాలచంద్రిక కొత్తగా కాపరానికి వచ్చినతరవాత ఇందు శర్మ ఆప్యాయత చూచి ఆమె తన తల్లిదండ్రులనే మరిచిపోయింది ఇంటి నిండా దాసదాసీజనం. ఆపైన దాది విజ్జిక ఆమె వెం వేళలా కంటికి రెప్పలా కనిపెట్టుకుని ఉండేది.


### సమయస్ఫూర్తి

డాక్టరుగారు చూడాల్సిన రోగుల్నందర్నీ చూచుకొని, రాత్రి పదింటికి ఇల్లుచేరి మేను వాల్చారు.

కొంప మునిగినట్లు టెలిఫోను గొల్లుమంది. టెలిఫోనులో కంఠం అర్జంటుగా రమ్మంది: "అన్నలు నిద్ర పట్టటంలేదండి! మీరు వెంటనే రావాలి. వీల్లేకపోతే ఏదో ఒకటి చెప్పండి."

"సరే కాస్సేపు అలా వింటూ ఉండండి. నేను జోల పాట పాడి చూస్తాను," అన్నాడు వైద్యుడు.


ఓం తత్ సత్



కే. టి. కృష్ణమూర్తి ఆచ్చారిగారి

"మేల్మాయిల్ మందు"

ప్రపంచములో ప్రఖ్యాతిగాంచిన మేహ, కుష్ఠురోగ నివారిణి
భయంకరమైన మేహవ్యాధివల్ల కష్టపడు వారలకు పునర్జన్మమిచ్చు
అద్భుత సంజీవి మేహరోగ నివారణ నూనె, లేహ్యము

నల్లమేహ, ఎఱ్ఱమేహ, పొడలు, మేహవ్రణములు, తిమ్మిర్లు, మతిమాంద్యము, కుష్ఠములు, పిత్తకారికము, సూతకి, వ్యాధులు, వాతము, గుల్మము, తెలుపు, ఉష్ణం, గ్రంధి కాళ్లచేతులు మంటలు, రక్తబలహీనం, గజ్జి, దురద, వీర్యనష్టం. మూలవ్యాధి, మలబద్ధకము మొదలైన అన్ని విధముల దుర్నిరీ వ్యాధులను అతి సులభముగా పోగొట్టును.

40 రోజులు (1 మండలము) నూనె, లేహ్యము 6-0-0 తపాల్ ఖర్చు వేఱు వివరములకు కేటలాగులో చూడవచ్చును.

K. T. కృష్ణమూర్తి ఆచ్చారి & సన్సు, 5/22, మేల్మాయిల్ పోస్టు (N. A. Dt.)

## ప్రథమ చికిత్సలో ప్రథమ పాఠం!

"విద్య ఎలాంటిదైనా విలువైనది సుమా!" అన్నారు వీరయ్యగారు.

వారు పాతికేళ్ళ క్రితం బళ్లో నేర్చుకున్న ప్రథమ చికిత్స సూత్రాలు మొన్న ఆపదలో చటుక్కున జ్ఞాపకం వచ్చినప్పటి నుంచీ ఆయనకి గౌరవం కలిగిందట.

మొన్న ఏమైంది? వీరయ్యగారు షికారు వెళ్లగా, అర్జంటుగా పోతున్న ఓ కారు జోరుగా వచ్చి ఓ ఆసామిని పడత్రోసి పారిపోయింది. కారు క్రింద పడ్డ మనిషికి దెబ్బలు తగిలి, రక్తం కారుతోంది.

కళ్లు తిరిగి పడిపోతానేమోనని వీరయ్యగారికి భయం వేసింది. వెంటనే చిన్ననాటి ప్రథమ చికిత్స పాఠాలు జ్ఞాపకం వచ్చాయి.

"తక్షణమే, దగ్గర వున్న స్తంభాన్ని పట్టుకుని, మెల్లిగా కూర్చుని, గట్టిగా కళ్ళు మూసేసుకున్నా," అన్నారు వీరయ్యగారు.

బాలచంద్రికకు నూతన వధువు కోరదగు వైభవాలన్నీ ఎంతో సులభంగా అందుబాటులోకి వచ్చాయి. ఆ ఆనంద తన్మయతలో ఆమె తనంతటి అదృష్టవంతురాలిక ఎవరు ఉండబోరని ఎంతో మురిసిపోయింది.

కాని ఆమె ఆనంద తన్మయత ఆట్టే కాలం నిలవలేదు. ఒక సంవత్సరం గడిచిపోయిన తరువాత క్రమక్రమంగా ఇందుశర్మ ఆమె ఏదైనా ప్రసంగం ఎత్తితే ఆ మాట తిన్నగా వినిపించుకోవడం మాని వేసి ఆవలింత ప్రారంభించేవాడు. అడపాతడపా కొంచెం విసుగు, చిరాకు కూడా ప్రారంభమైనాయి ఆపైన చంద్రరేఖ నృత్యోత్సవాలతో అతను వేళకు ఇంటికి చేరుకోడమే మానివేశాడు. అయినా ఆమె చాలా కాలం ఓపిక పట్టింది. ఒక్కొక్కనాడు నృత్యం లేకపోయినా అత ఆలస్యంగానే వచ్చేవాడు. దానితో ఆమె ఓపిక అంతరించిపోయింది. అసలే ఆమె వీరాధివీరుడైన ధాన్యకటక దండనాథుని పుత్రిక! ఇక ఎంత కాలమని ఓపికపట్టి ఉండగలదు?

ఆ మరునాడు బాగా పొద్దెక్కేదాకా బాల చంద్రిక నిద్ర లేవలేదు. లేచీ లేవగానే బాల చంద్రిక కొక్కమారుగా కొత్తగా అత్తవారింటికి వచ్చిన రోజులనాటి అప్యాయతలన్నీ జ్ఞాపకం వచ్చాయి. ఆమె అవన్నీ తలుచుకొని ఒక్క వేడి నిట్టూర్పు విడిచిపెట్టింది.

ఆనాడుకూడా ఇందుశర్మ యింటికి తిరిగి రాలేదు. బాల చంద్రిక కేమీ పాలుపోలేదు. అయినా గుండె రాయి చేసుకుని ఇక పుట్టింటికి వెళ్ళిపోవడం తప్ప మార్గాంతరం లేదని నిశ్చయించింది. కాని విజ్జిక అది మంచి పని కాదని వాదించింది. ఇంకా కొంతకాలంపాటు ఓపిక పట్టమని బతిమాలింది. ఇందుశర్మకు చంద్ర రేఖపై హఠాత్తుగా అంతమక్కువ కలగడానికి కారణమేమో బాల చంద్రికకు బోధపడలేదు. అందుచేత ఆ విషయమే గుచ్చి గుచ్చి అడిగింది:

"ఈ చంద్రరేఖమీద ఈయన కెన్నాళ్ళ నుంచి కలిగిందివ్యామోహం?"

"ఏమోనమ్మా ఇలాంటివన్నీ మన కెలా తెలుస్తాయి?"

"అది ఏమైనా గొప్ప అందగత్తా?"

ఆ ప్రశ్న విని విజ్జిక వెటకారంగా నవ్వింది. దానికి కారణం బాల చంద్రికకు తెలియలేదు:

"ఎందుకలా నవ్వుతున్నావు?"

"ఎందుకా? చంద్రరేఖ అందగత్తె అంటే నాకు నవ్వు వచ్చింది."

"ఏం చంద్రరేఖ అంతబాగుండదా?"

"నీ ఎదట నిలబడితే దివిటీ ముందు దివ్వెలాగుంటుంది."

"ఊరికే నన్ను సంతోష పెట్టడానికలాగంటున్నావు. అంతే!"

"కాదు! ఒక్కసారి కళ్లారా చూస్తే నీకే తెలుస్తుంది?"

బాలచంద్రిక మళ్లీ అడిగింది:

"నాట్యవిద్యలో ఏమన్నా పేరుకెక్కిందా?"

"దాన్ని తలదన్నినవాళ్లు ప్రతిష్ఠానసగరంలో ఇంకా చాలామందే ఉన్నారు!"


## అతిమూత్ర వ్యాధి నెమ్మదించును

మూత్రంలో చక్కెరపోవటం అతిమూత్ర వ్యాధి (DIABETES) అంటారు. ఇది ఎంత ఉపద్రవకరమైన వ్యాధి అంటే, దీని పాలబడినవారు ఆరోజుకారోజు మృత్యువుకు ఆసన్నమౌతుంటారు ఈ జబ్బు లక్షణాలలో ముఖ్యమైనవి ఎక్కువగా దాహం, ఆకలి, తరచుగా చక్కెరతోగాని, లేక చక్కెరలేకుండగాని మూత్రం బయలు వెడలటము, దురద మొదలైనవి వీనస్ ఛారమ్ అనేక సంవత్సరముల పరిశోధనల ఫలితంగా తయారు కాబడినది దీన్ని వాడటంవల్ల వేనకు వేల మంది మృత్యుముఖమునుండి బయటపడ్డారు దీన్ని వాడితే రెండవలేక మూడవ రోజునుండే మూత్రంలో చక్కెర తగ్గించి, అత్యధిక మూత్రంకూడా నివారిస్తుంది మూడు రోజుల తర్వాత మీకు బాగా తేలిక ఇస్తుంది దీనికి పత్యం లేదు. ఇన్ జెక్షన్లు అవసరం లేదు. వివరములు గల ఇంగ్లీషు కరపత్రానికి వ్రాయండి ఉచితంగా పంపెదము.

50 బిళ్లల బుడ్డి ఖరీదు రు. 6-12-0 లు.

ప్యాకింగు పోస్టేజి ఉచితము.

వీనస్ రిసెర్చి లేబరేటరీ, (A P.),

పోస్టు బాక్సు నెం. 587 కలకత్తా.

RATNAM'S 'N' OIL

సేవించిన పూర్తి సంతోష సౌఖ్యము లనుభవించగలరు. 1 సీసా రూ. 11-4-0.

ఎడ్వాన్సుతో జాబు వ్రాయండి.

డాక్టర్. రత్నం సన్స్,

మలక్ పేట బిల్డింగ్స్, హైదరాబాదు-8.

ప్రతి ఇల్లాలు మోజుపడుతున్న కొత్త పుస్తకం

మాలతీ చందూర్ గారి

"వంటలు, పిండి వంటలు"

త్రివర్ణ ముఖచిత్రం వెల 2-8-0 రిజిష్టర్డు. పోస్టులో కావాలనేవారు రు. 3/- పంపాలి. కొద్ది కాపీలు మాత్రమే వున్నాయి. త్వరపడండి

ఆర్యశ్రీ ప్రచురణాలయం,

54/55, ప్రెకాప్స్ ఫస్ట్ స్ట్రీట్ మద్రాసు-14.

# ★ గృహిణీ ప్రణయం ★

"అయితే మరి ఎందుకు కలిగిందీ వ్యామోహం?"

విజ్జిక మళ్ళీ వెటకారంగా నవ్వింది:

"మగవారి వ్యామోహానికి ప్రత్యేకంగా ఒక కారణం కావాలా? ఎదురుగుండా కనబడిన స్త్రీ కట్టుకున్న గృహిణి కాకపోతే సరి! వారికి సాక్షాత్తుగా దేవలోకం నించి దిగివచ్చిన రంభలాగే కనిపిస్తుంది. అందులో అంతటి సరసులు మీ వారిమాట వేరే చెప్పాలా తల్లీ!"

"అయితే అంతేనా చంద్రరేఖలో ఉన్న విశేషం!"

"నామట్టుకు నాకంతే అనిపించింది మరి!"

అది విని బాలచంద్రిక ఒక పెద్ద నిట్టూరుపు విడిచిపెట్టింది. విజ్జిక కూడా నిట్టూర్చింది:

"అయినా ఈమధ్యన మీ ఆయన దుస్సహవాసాలు మరీ పెచ్చు పెరిగిపోయాయమ్మా! దీనికంతకీ మూలకారణం ఆ దామోదరభట్టే!"

"దామోదరభట్టా?"

"అవునతడే! పైకలాగ అమాయకుడిలా కనిపిస్తాడు. గాని ఎంతటి వంగనాచి అనుకున్నావు!"

బాలచంద్రికకి చివరి ప్రసంగంతో మరింత విసుగెత్తిపోయింది:

"ఏ విషయాలయితే నాకేమి! నేను రేపు తెలవారకుండానే ధాన్యకటకానికి వెళ్ళిపోతాను! సవారీబోయీలను పిలిపించి సవారీ సిద్ధంచేసిన తీసుకురమ్మని చెప్పు."

అప్పటికప్పుడే భవంతిలోని దాసదాసీజనం గృహకృత్యాలు నిర్వహిస్తున్న సందడి ముందుముందుగా వినిపించడం ప్రారంభమైంది. విజ్జిక మళ్ళీ కొంచెం ఓపికపట్టమని బతిమాలింది. బాలచంద్రికకు హఠాత్తుగా ఏదో స్ఫురించింది:

"అన్నట్టు చంద్రరేఖ ఏ వీధిలో ఉంది?"

"అగస్త్య వీధిలో"

"నన్నొకమారక్కడికి తీసుకువెడతావా?"

"ఎందుకు?"

"ఆయన అక్కడ ఉన్నారేమో చూచి వత్తామని!"

"ఎవరైనా వింటే నవ్విపోతారు! నీకేమన్నా మతిగాని పోయిందా?" అని పకపకమని నవ్వింది విజ్జిక.

సరిగా అదే క్షణంలో విజ్జికకొక విచిత్రమైన ఊహతట్టింది:

"నేనొక చిత్రమైన ఉపాయం చెబుతాను గాని చేస్తావా?"

బాలచంద్రిక విస్తుపోయి ఆమెకేసి చూసింది. అక్కడ దాసదాసీజనం సందడిగా తిరగడంవల్ల విజ్జిక ఆమె కా ఉపాయం కొంచెం రహస్యంగా వివరించి చెప్పింది. బాలచాంద్రిక మొట్టమొదట ఆమె మాటలు విని తనకన్నులే నమ్మలేకపోయింది. తరవాత మళ్ళీ నిట్టూర్చింది:

"సరేగాని నీకగస్త్య వీధిలో ఉన్న ఇళ్ళన్నీ బాగా తెలుసునా?"

'ఇళ్ళన్నీ మాటేమిటి? అక్కడి గృహస్థుల్ని కూడా చాలామందిని నే నెరుగుదును!"

అయినా బాలచంద్రికకు విజ్జిక చెప్పిన దంతగా నచ్చలేదు:

"ఇదంతా ఎందుకులే గాని నేను రేపు తెల్లవారగట్టే ధాన్యకటకం వెళ్ళిపోతాను!"

"నీకంతగా వెళ్ళాలని ఉంటే ఒకసారి వెళ్ళిరా. నీవు వెళ్ళినతరవాత నేనువస్తానులే. ఆపైన నడిపించే వ్యవహారం అంతా నేను చూసుకుంటానులే. నీ వేమీ శ్రమపడనక్కరలేదు. తెలిసిందా? నామాట విను!"

బాలచంద్రిక ఆమాటమీద అంతగా ఆస్థ కనబరచలేదు: "సరే! చూదాంలే ముందుగా బోయీలకు కబురు పంపించు!"

అని చెప్పి నెమ్మదిగా లేచి ప్రయాణసన్నాహంలో పడింది.

ఆనాటి రాత్రికి కూడా ఇందుశర్మ ఇంటి ముఖం పట్టలేదు.

బాలచంద్రిక ఇక వేచి ఉండలేక ఆమరునాడే ధాన్యకటకానికి తరలి వెళ్ళిపోయింది.

పిమ్మట రెండురోజులు గడిచినతర్వాత ఇందుశర్మ ఇంటిముఖం పట్టాడు. ఇంటికి రాగానే విజ్జిక అతనికి జరిగినదంతా తెలియజేసింది.

ఇంకొక పక్షంరోజులు గడిచిన తరవాత చిన్నప్పటినించీ పెంచిన మమకారంవల్ల బాలచంద్రిక నొకమారు చూడవలెనని ఉన్నదనీ, తాను కూడా ధాన్యకటకం వెళ్ళాలనీ చెప్పి విజ్జికకూడా ధాన్యకొటకానికి ప్రయాణమై వెళ్ళిపోయింది.

—సశేషం.

## ఇదే పసుపు...
## ..అదే ముసుగు!

★

ఫ్రెంచి రాజకీయ నాయకుడు ఒకాయన హడావుడిగా ఒక టాక్సీ ఎక్కి, ప్రధాన మంత్రి బసకు పదమన్నాడు అక్కడదిగి, కొంచెంసేపు ఆగమని చెప్పాడు. "కుదరదండి త్వరగా వెళ్ళిపోవాలి" అన్నాడు టాక్సీవాడు.

"నేనెవరో తెలుసా కొత్త ప్రధాన మంత్రిని".

"ఓహో అలాగండి. అయితే చప్పునే చక్కా వచ్చేస్తారు. సరే ఉంటా వెళ్ళిరండి" అన్నాడు టాక్సీవాడు ధైర్యంగా.


పండిత డి గోపాలాచార్యులవారి

అరుణ

గర్భాశయ రోగనివారిణి

ఆయుర్వేదాశ్రమం (ప్రైవేట్) లిమిటెడ్ మద్రాసు.17

# గృహిణీ ప్రణయం

## ప్రాచీన గాథాలహరి

గత సంచిక తరవాయి

౪

బాలచంద్రిక, విజ్జిక వెళ్ళిపోయిన పది పదిహేను రోజుల దాకా ఇందుశర్మకు వారిద్దరు ఇంటిలో లేని లోటేమీ కనిపించలేదు. కాని ఇంకొక పదిహేను రోజులు గడిచిపోయేసరికి అతని కిల్లంతా బాగా వెలితిగా కనబడింది. దీపదీపాలవేళ దీపాలు వెలిగించకపోయినా బాలచంద్రిక ఆ భవంతి కంతటికీ ఒక దీపంలా కనిపించేది. విజ్జిక ఆ వధూవరు లిద్దరికీ ఏ లోపము రాకుండా అనుక్షణము కనిపెట్టుకుని ఉండి, అనేక విధాలుగా పరిచర్యలు చేస్తూండేది. వారిద్దరు వెళ్ళిపోగానే ఇందుశర్మకేగాక ఆ ఇంటి పరిచారికల కందరికీ ఆ భవంతి అంతా బాగా చిన్నబోయినటు కనబడింది. బాలచంద్రిక వెళ్ళిపోయిన కొత్తలో వారిలో వారనేక విధాలుగా గుసగుసలాడుకొన్నారు.

ఒకనాటి ఉదయం వారిలో ఒక దాసి చేతులు తిప్పుకుంటూ ఇంకొక దాసి చెవిలో నెమ్మదిగా ఊదింది:

"అమ్మాయి కత్తిమామల ఒద్దిక, ఆడబడుచుల పోరు ఉండదని మహా మురిసిపోయారు. సిరిసంపద లున్నవాడనీ, చక్కనివాడనీ ఈడు, జోడు బాగున్నదనీ ఎంతో సంబరపడ్డారు. చూశావా? చివరికా అమ్మగతి ఏమయిందో! కాస్త పెద్ద దిక్కంటూ లేకపోతే, చివరికిలాగే అవుతుంది! భాగ్యభోగ్యా లుండగానే సరా?"

రెండవ దాసికీ ధోరణి అంతగా నచ్చలేదు: కొంతసేపటికామె తప్పంతా బాలచంద్రికదే అన్న ధోరణిలో పడింది:

"కాకపోయినా ఆ అమ్మ కంత మిడిసిపాటు కూడదమ్మా! తన తండ్రి దండనాయకుడనేనా ఆ మిడిసిపాటంతాను!... పోనీ ఆయనవల్ల ఏదో కొంచెం లోపం ఉన్నదనే అనుకుందాము. అంతమాత్రానికే దాదిని వెంటబెట్టుకుని ఇక ఎవరితోను చెప్పకుండా పుట్టింటికి వెళ్ళిపోవాలా? నలుగురూ వింటే ఏమనుకుంటారు?...ఏమో నమ్మా! నాకిదేమీ నచ్చలేదు సుమీ!" అని ఈసడించివేసింది. కాని మొదటి దాసి అంతటితో విడిచిపెట్టలేదు:

"అయితే ఏం చెయ్యమన్నావు! అర్ధరాత్రి వేళ వచ్చినా, అపరాత్రి వేళ వచ్చినా కిక్కురుమనకుండా బిక్కు బిక్కుమంటూ ఒక్కర్తినీ పడి ఉండమన్నావా?"

"ఆడజన్మ ఎత్తిన తరవాత కట్టుకున్నవాడేమి చేసినా పడిఉండవలసిందే!"

"అది మనలాంటి వాళ్ళకేగాని కొత్త పెట్టిపుట్టిన వాళ్ళ కంతటిన్యూనత పడవలసిన అవసర మేమిటే?" అని మొదటి దాసి ఒక్క నిట్టూర్పు విడిచిపెట్టింది. సరిగా అదే సమయంలో ఇందుశర్మ ఏదో అవసరం ఉండి అక్కడికి వచ్చాడు.

అతనికి వారి మాటలు కొంచెం అస్పష్టంగా వినిపించాయి. అతని అలికిడి గమనించి ఆ పరిచారిక లిద్దరూ తమ సంభాషణ విరమించివేశారు.

ఇందుశర్మకు వారి సంభాషణ వినగానే కొంచెం కోపమే వచ్చింది. అతడా విషయంలో తన తప్పేమీ లేదని అనుకొన్నాడు. అది కొంతవరకు నిజమే.

ఇంతవరకు చంద్రరేఖతో అతనికి నలుగురు అంతగా ఆడిపోసుకోవలసినంత సన్నిహిత సంబంధమేమీ ఏర్పడలేదు.

చంద్రరేఖ నృత్యమన్నా, వీణా గానమన్నా అతడు చెవికోసుకు నేమాట నిజమే. ఇంకా ఇతర గాయనీమణుల గోష్ఠీ వినోదాలున్నా అతి డెక్కువగా చంద్రరేఖ నృత్యోత్సవాలలోనే ప్రత్యక్షమయ్యేవాడు.

ఆ ఉత్సవ తన్మయతలో పడితే అతనికి ఎంతరాత్రి గడిచిందీకూడా తెలిసేదికాదు. అందుచేతనే ఇందుశర్మ బాగా రాత్రి పడేదాకా ఇంటిముఖం పట్టేవాడుకాదు. కొంతకాలానికతనికి చంద్రరేఖమీద కొంత మక్కువ, ఆప్యాయత ఏర్పడిన మాట నిజమే. అయితే ఆ వ్యవహారం అంతకంటె ఎక్కువ ముదరలేదు.

కాని ఇరుగుపొరుగువారంతా 'అదిగో పులి అంటే ఇదిగో తోక' అనడం మొదలు పెట్టారు. వారి గుసగుసలన్నీ ఇందుశర్మ భవంతి పరిచారికలదాకా పాకిపోయాయి. క్రమక్రమంగా అవి విజ్జిక చెవినీను, బాలచంద్రిక చెవిలోను పడ్డాయి. విజ్జిక అదంతా వినీవిననట్టుగా మాట్లాడకూరుకుంది. కాని బాలచంద్రిక రోషం నానాటికీ హెచ్చు పెరిగిపోయింది.

ఆమె వెళ్ళిపోయిన తరవాత ఇందుశర్మ కావిషయంలో ఒక గట్టిపట్టుదల పట్టుకుని పీడించింది:


"నావల్ల తప్పేమీ లేనిదే ఆమె అంత దురుసుగా పుట్టింటికెందుకు వెళ్ళిపోవాలి? నిజానికి బాహాటంగా వారకాంతల వెంట తిరిగే భర్తలంటే భార్యలు హడిలిపోతూ అగ్గగ్గలాడుతూ ఉంటారు! ఏమీ లేకపోతేనే ఇలాంటి అనుమానాలు పెట్టుకుని ప్రాణాలు కొరుక్కుతింటారు! ఎలాగా నేను నలుగురి నోళ్లలోను పడ్డానుగదా! ఇంక భయమేముంది? నా ఇష్టం వచ్చినట్టుంటాను!"

ఇందుశర్మ సంకల్పం ఆ విధంగా సాగిపోయింది. బాలచంద్రిక వెళ్లిన పిమ్మట క్రమక్రమంగా నెలరోజులు గడిచిపోయాయి. అయినా అతడామెను తిరిగి పంపించవలసిందని మామగారిని ప్రార్థించలేదు. కేవలం తన క్షేమసమాచారంమాత్రమే తెలియజేస్తూ మాటవరస కొక తాళపత్ర లేఖ వ్రాసి పరిచారకునిద్వారా అది ధాన్యకటకానికి పంపించాడు.

బాలచంద్రిక పుట్టింటికి వెళ్లి భర్త తనయెడల కనబరిచిన అనాదరణ అంతా తల్లి చెవిలో నూరి పోసింది. ఆమె అదంతా విని గుడ్ల నీరుగుక్కుకుంది:

"ఏదో ఇంత కలిగినవాళ్లు గదా అని నేనే ఆ సంబంధం చెయ్యాలని పట్టుబట్టాను. చిన్నతనం మూలాన్ని అతనివల్ల ఏదైనా కొంచెం పొరబాటే జరిగిందనుకో. అయినా నీవంత పంతం పట్టడంకూడదమ్మా! కొంచెం ఓపికపట్టి ఎలాగో అలాగ అతన్ని వశపరుచు

గణపతిశాస్త్రి



దసరా ఉత్సవాలలో మైసూరు రాజభవనం

కోవాలి. అంతేగాని ఇలాగ తొందరపడకూడదమ్మా!"

అని కొంచెం సర్ది చెప్పింది. కాని బాలచంద్రిక చిన్నప్పటి నించీ బాగా అల్లారుముద్దుగా పెరిగింది. అందులోను తల్లి దగ్గర ఆమెకు మరింత చనువు. అందు చేత బాగా కొండెక్కి కూర్చుంది:

"ఆయన నన్నలాగ తీసి పారేస్తుంటే నేనెంత బతిమాలుకుంటే మాత్రం ఏం లాభం? ఆయనే స్వయంగా వచ్చి బతిమాలుకుంటే గాని నేనిక ఆ యింట్లో అడుగుపెట్టను!"

అని బుడి బుడి దీర్ఘాలు తీసే ధోరణిలో పడింది. తల్లి అది చూచి ఇక ఏమన్నా లాభం లేదని అప్పటికి మాట్లాడకూరుకుంది.

కాని వెంటనే ఆవిషయం భర్తతో చెప్పకుండా ఉండ లేకపోయింది. మహేంద్ర పులమాని కిప్పుడు భార్య ఎదట తన దూరదృష్టి, విజ్ఞత వెల్లడించడానికొక చక్కని సాకు దొరికింది. వెంటనే అందుకొన్నాడు:

"నేను మొదటి నించీ చెబుతూనే ఉన్నాను. వాళ్ళ అక్షయ పౌరుషేయాలు మంచివి కావని! నీవు నామాట చెవి కెక్కనిచ్చావూ? చేజేతులా చేసినదంతా అనుభవించు. ఇప్పుడు నేనేం చెయ్యగలను? అందుకనే స్త్రీ బుద్ధిః ప్రళయాంకరి! అన్నారు"

అని తన అహంకారం అంతా ఆమె ఎదట వెళ్ళబోశాడు:

అప్పటికా ప్రస్తావన ఆగిపోయింది గాని ఆ తరవాత మహేంద్ర పులమాని ఆ విషయం లోతుగా ఆలోచించి బాలచంద్రికనెలాగైనా తిరిగి అత్తవారింటికి పంపించడమే మంచిదని నిశ్చయించాడు. భార్య కూడా అదే మంచిమార్గమని వంతపాడింది.

అప్పటికి ఇందు శర్మ పంపించిన లేఖ వారికి చేరింది. దానిలో బాలచంద్రిక ప్రత్యేక ప్రసక్తేమీ లేదు. ఊరికే మూకుమ్మడిగా అందరి క్షేమ సమాచారాలు తెలియజెయ్యవలసిందని మాత్రమే ఉంది. అది చూచి బాలచంద్రిక లోలోపల కుమిలిపోయింది.

అటు పిమ్మట తల్లి ఒకనాడామెను తిరిగి అత్తవారింటికి పంపించే ప్రస్తావన తెచ్చింది. కుమార్తె తలవంచుకుని మాట్లాడకూరుకుంది. అంతేగాని అవునని గాని కాదని గాని సమాధానం చెప్పలేదు. తల్లి కొంచెం నిర్బంధించింది. కుమార్తె రుసరుసలాడింది:

"మాకానా? ఆయన మాట వరసకయినా నన్నక్కడికి పంపించమని కబురు పంపలేదు. అలాంటప్పుడు నేనక్కడికి వెడితే మాత్రం ఏలాభం చెప్పు."......

ఇక నేను మీకు కూడా బరువయితే అల్లాగే వెళ్ళిపోతాను. ఇక నా కర్మ ఇంతే. పూర్వ జన్మలో నేనింతే పెట్టిపుట్టాను"

అని పైట చెరగుతో కళ్ళు తుడుచుకోవడం మొదలు పెట్టింది. ఆ పరిస్థితిలో తల్లికిక ఏమనడానికీ పాలుపోలేదు. అంతలో విజ్జిక అక్కడికి వచ్చింది:

"వెళ్ళను గాక వెళ్ళనంటే బాలచంద్రికనెందుకు బలవంత పెడతారు? నేనున్నాను గా, మీ కెందుకా భయం. ఎప్పుడో మళ్ళీ కాస్త బుద్ధి తిరక్కపోతుందా? అప్పుడు పంపించవచ్చును లెండి. నేను బాలచంద్రికతో కూడా నే వెడతాను గా. అమ్మాయి కేలోపము రానివ్వను లెండి. ప్రస్తుతానికిక బలవంత పెట్టకండి!"

అని సమాధాన పరిచింది. ఆ పైన తల్లి మరి మాటాడలేదు. మహేంద్ర పులమాని ఇందు శర్మ లేఖ చూచి బాగా చిరచిరలాడాడు. ప్రత్యుత్తరం రాయకపోవడం బాగుండదని ఏదో అంటీ అంటనట్టుగా ఒక సమాధానం రాశాడు ఆ ప్రత్యుత్తరంలో బాలచంద్రికను తిరిగి ప్రతిష్ఠాన నగరానికి పంపించే ప్రస్తావనే ఎత్తలేదు.

ఆ పైన ఇందు శర్మ మరింత భీష్మించుకుని కూర్చున్నాడు.

అలాగలాగ క్రమంగా ఆయిదారు మాసాలు గడిచిపోయాయి. అయినా ఇందు శర్మ భార్యను పంపించవలసిందని కోరలేదు. అతని నిర్లక్ష్య ధోరణి చూచి మహేంద్ర పులమాని విజ్జికతో ఆ విషయం ప్రస్తావించాడు. విజ్జిక బాలచంద్రికను త్వరలో నే ప్రతిష్ఠాన నగరానికి తోడుకుపోగలననీ, ఆ విషయంలో అంతగా భయపడవలసిందేమీ లేదనీ, తాను అన్నీ సర్దుబాటు చెయ్యగలననీ భరవసా ఇచ్చింది. బాలచంద్రిక తల్లిదండ్రులిద్దరికీ ఆమె అంత ధైర్యంగా భరవసా ఇవ్వడానికిగల కారణం తెలియలేదు. అయినా ఆమె ఆ వ్యవహారం తనకన్నా ఎక్కువ చాకచక్యంతో నే పరిష్కరించగలదనే ధైర్యంతో వారిద్దరూ బాలచంద్రిక నిక బలవంత పెట్టలేదు. అన్నీ విజ్జికమీదే వదిలి పెట్టి అంటీఅంటనట్టుగా మాట్లాడకూరుకున్నారు. లేకపోతే ఇక మార్గాంతరం మాత్రం ఏమి ఉంది!

ఆరు మాసాలు గడిచినా బాలచంద్రిక మళ్ళీ ధాన్యకటక నగరానికి తిరిగి వచ్చే ధోరణి కనిపించలేదు. వ్యవహారం ఆ విధంగా విషమించగానే ఇందు శర్మ మొట్టమొదట ఎంతో కించపడ్డాడు. కాని మామగారిని

# ★ గృహిణీ ప్రణయం ★

ప్రాధేయపడి ప్రతిమాలుకోవడం అంటే అతనికి బొత్తిగా నచ్చలేదు.

"ఆడపిల్లలు కన్నవాళ్ళకే అంత బింకమా? వాళ్ళకే అంతపట్టుదలైతే నేనెన్ని బిగువులు పోవాలి? పంపించకపోతే నాకేమన్నా లోటా? తలుచుకుంటే నేను తిరిగి వివాహం చేసుకోలేనా? అంతదాకా ఎందుకు? కావలిస్తే కన్నుగీటితే కాళ్ళమీద పడే వారాంగనలు లేరా? ... ఇంతికీ నావల్ల తప్పేముంది?"

ఇందు శర్మ ఆవేశం అధికంగా హెచ్చు పెరిగిపోయింది.


అయినా అతడు తొందరపడలేదు. అలాగే ఇంకా ఆరుమాసాలదాకా ఓపికపట్టి చూచాడు. ఎంతకాలం గడిచినా మహేంద్రపులమావి బాలచంద్రికను తిరిగి ప్రతిష్ఠానానికి పంపించే సూచనలైనా కనిపించలేదు. బాలచంద్రిక పుట్టింటికి వెళ్ళి అప్పుడే ఏడాది అయింది. ఇందుశర్మ అంతవరకు తొందరపడలేదు. ఎప్పుడైనా బాలచంద్రికను పంపించక పోతారా అని ఎదురు తెన్నులు చూచాడు. అతడలాగ ఎదురు తెన్నులు చూడడానికి ఒక చిన్న కారణం ఉంది.

ఇందు శర్మపై పైకెంతగా బిగువులు పోయినా లోలోపల అతనికి భార్య తిరిగి రావాలనే ఉంది. వివాహమయిన ఏడాదిలోను బాలచంద్రికపై అతనికెంతో ఆప్యాయత ఏర్పడింది. ఆ ఏడాదిలోను ఆమె అనేకవిధాలుగా అతని మన్ననలందుకొన్నది. నిజానికామె వెళ్ళిపోయిన తరువాత అతడు చాలాచాలా కించపడ్డాడు. పట్టుదలవల్ల పైపైకదేమీ కనిపించనీయలేదు. అంతే. మహేంద్రపులమావి తిరిగి ఆమెను పంపిస్తున్నానని అని ఉంటే అతడు కిమ్మనకుండా అంగీకరించేవాడే. కాని అలాంటిదేదీ జరగలేదు.

ఏడాది గడిచినా బాలచంద్రిక తిరిగి రాలేదు. మామగారు మహేంద్రపులమావికే అంత పట్టుదల ఉంటే అతడెందుకు లొంగిపోవాలి?

మహేంద్రపులమావి ధాన్యకటకానికి దండనాయకుడు మాత్రమే. ఇందుశర్మ తండ్రి హాలసాతవాహన చక్రవర్తి సన్నిధిని అమాత్యాధికారం కూడా చలాయించాడు. అంతటి మహామాత్యుని ఏకైక పుత్రుడు భార్యను పంపించవలసిందని ప్రాధేయపడతాడా? అంత ప్రాధేయపడవలసిన ఆవశ్యకతమాత్రం ఏం కలిగింది? ఇంటిదగ్గర అతనికి సమస్త సౌకర్యాలు సమకూర్చే దాసదాసీజనం ఉన్నారాయెను. తలుచుకుంటే అతనికింకా ఎలాంటి భోగాలయినా కరతలామలకాలే!

ఎన్నివిధాల మథనపడినా ఇందు శర్మకు బాలచంద్రికను పంపించమని ప్రాధేయపడ



మహిషాసురమర్దని
(కంచి, ఏకామ్రేశ్వరాలయం)
ఫోటో: పి. గురుమూర్తి.

వలసినంత అగత్యం కనిపించ లేదు.

అలాగ అలాగ మరికొన్ని వారాలు గడిచిపోయాయి. అయినా నలుగురికీ తెలిస్తే అప్రతిష్ఠ అనే భయంతో ఇందు శర్మ అప్పటివరకు వేశ్యా ప్రసంగంలోకి దిగలేదు. సరిగా ఆ సమయంలో దామోదర భట్టతని పరిస్థితి కనిపెట్టి బాగా ఆంతరంగిక మిత్రుడుగా మారిపోయాడు.

ప్రతిష్ఠాన నగరంలో శరత్కాలం వెనకపటి హేమంతం ప్రవేశించింది. ఆనాటి కానాడు చలి ఎక్కువైపోయింది.

ఇందు శర్మ ఒకనాటి సాయంకాలం వేళ ప్రాసాదంమీద కూర్చుని ప్రతిష్ఠాన నగర రాజవీధిలో సాగిపోయే బంగారు నీరెండ సొగసులు పరిశీలిస్తున్నాడు. అప్పుడే కొంచెం చిరుచలి ప్రారంభించింది. దూర దూరంగా దేవాగారాలలోను, చైత్యాలలోను భక్తుల స్తోత్రపాఠాల సందడులు వినిపిస్తున్నాయి. మావటీలు కొందరు ఏనుగులను గోదావరీనదికి తీసుపోతున్నారు. మరికొందరు విలాస పురుషులుత్తమాశ్వాలపై స్వారిచేస్తూ రీవిగా సాగిపోతున్నారు. అప్పుడప్పుడు నీరెండపడిన గుర్రాల కళ్ళాలు బంగారు సంజెవెలుగుల్లో తళతళా మెరిసి పోతున్నాయి. వారి విలాస వైఖరులు చూడగానే ఇందుశర్మ అప్రయత్నంగా ఒక నిట్టూర్పు విడిచిపెట్టాడు.

అంతలో దామోదర భట్టు నెమ్మదిగావచ్చి అతని పక్కనే కూర్చున్నాడు. ఇద్దరు కొంతసేపటివరకు ఏదో లోకాభిరామాయణంలో పడ్డారు. దామోదర భట్టేదో హఠాత్తుగా జ్ఞాపకం వచ్చినటుడిగాడు:

"అన్నట్టు మీ ఇంటి ఆవిడ ఇంకా రాలేదా?"

ఇందు శర్మ రాలేదన్నట్టుగా తల ఊపాడు

"ఇంక ఎప్పటికి వస్తుంది? ఇన్నాళ్ళదాకా పుట్టింటపడి ఉండడమేమిటి? ఏమైనా అస్వస్థత కలిగిందా?"

ఇందు శర్మ మళ్ళీ అలాంటి అస్వస్థతేదీ లేదన్నట్టుగా ముభావంగా తల ఊపాడు. ఈసారి దామోదరభట్టు సూటిగా అడిగాడు:

"అయితే ఇంతవరకు ఎందుకు రాలేదో?"

ఆ ప్రశ్నతో ఇందుశర్మ అభిమానానికి గట్టి దెబ్బ తగిలింది:

"ఏం రాకపోతేనేం? ఇప్పుడు నాకు వచ్చిన లోటేమిటి?"

"లోటేమీ లేనిమాట నిజమే గాని నీమంచితనం చూచి నిన్ను వాళ్లు మరీ లోకువ చేస్తున్నట్టున్నారు!"

"నేను వాళ్లను ప్రాధేయపడితే గా నన్ను వాళ్లు లోకువచెయ్యడానికి?"

దామోదరభట్టొక నిమిషం మాట్లాడ కూరుకున్నాడు. మళ్ళీ అందుకున్నాడు:

"ఇన్నాళ్లు పంపకపోతే నీవిలాగ మాటాడగలుగుతున్నావు గాని నేనయితేనా?'

"నీవయితే ఏంజేస్తావు?"

"ఈపాటికి మళ్లీ వివాహంచేసుకుని పదిమంది వారకాంతల్ని జాగ్రత్తచేసేవాణ్ణి!"

"నీకేం మహారాజువు!" అన్నాడింగుశర్మ ఒక నిట్టూర్పు విడిచిపెట్టి.

"నీకుమాత్రం వచ్చిన లోటేమిటి? అష్టమానము ప్రతిష్ఠ ప్రతిష్ఠ అని పాకులాడుతున్నావు గాని!"

దామోదరభట్లు పైపైకి పదిమంది వారకాంతల్ని జాగ్రత్త చేస్తాగలనని ప్రగల్భాలు పలికాడు గాని నిజానికి తనకింట్లో ఇల్లాలు పొయ్యి రాజెయ్యటం కూడా కష్టమే. తరవాత ఇంగుశర్మ కొంచెం మెత్తబడ్డాడు.

'అన్నట్టు నిన్న చంద్రరేఖ నృత్యానికి వెళ్ళలేకపోయామ్సుమా!"

'పోనిలే బతికి బట్టకట్టావు?"

"ఏం నిన్నటి నృత్యం రక్తికట్టలేదా?"

"నాకదేమీ బాగా తెలుసుసుమా! నేనక్కడ ఆట్టేకాలం ఉండనేలేదు!"

"తరవాత ఎక్కడికి వెళ్లావు?"

"పట్టణంలో కింకొక వారాంగన వచ్చిందట! ఆమె సందర్శనభాగ్యం దొరుకుతుందేమోనని పడిగాపులుపడి చూస్తున్నాను."

'దొరికిందా?"

"లేదు"

"ఎందుచేత?"

నాలాంటివాడికి ఆ అంగనామణి దర్శనభాగ్యం దొరుకుతుందటయ్యా!"

"ఏం ఆమె అంతటి అందాలకుప్పా?"

"మన చంద్రరేఖ ఆమె కాలిగోటికికూడా సరిపోదు!"

"ప్రగల్భాలు చెప్పటంలో నీఅంతటివాడు లేడు!"

"నీచేతే ఆమె చంద్రరేఖకన్నా అందగత్తెఅని ఒప్పిస్తాను! పందెం వేస్తావా?"

"పందెం ఎందుకుగాని నాకొకసారి ఆమెను చూపిస్తావా?"

"ఆమెదర్శనం అంత తేలికగా దొరకదు. ఎప్పుడైనా సకృత్తుగా ప్రాసాదంమీదకి వస్తే చూడవలసిందే!"

"ఎందుచేతో?"

"ఇష్టంలేకపోతే ఆమె ఎవర్నీ చూడదట!"

"ఓహో అలాగా" పోనీ ఆ దర్శనమైనా ఎప్పుడు దొరుకుతుందో?"

"ఇప్పుడామె మేడమీదికి వచ్చే సమయమే!"

"అయితే బయలుదేరుదాం పద! అన్నట్టు ఆమె నామధేయం?"

"వారుణి అందానికి తగినపేరే!"

వెంటనే ఇంగుశర్మ ప్రయాణసన్నాహంలో పడ్డాడు వెతికివెతికి చక్కని సరిగంచు ఉత్తరీయం వలెవాటుగా వేసుకున్నాడు

"అసలే! ఐశ్వర్యవంతుడవు! ఆపైన అందగాడివి! ఏదో నాలాంటివాడికి గాని నీకెందుకయ్యా ఈ భేషజాలన్నీని!"

ఆపైన ఇద్దరూ బయలుదేరి ఆ రాజవీధిలో ప్రవేశించారు.

౬

అదృష్టవశాత్తు ఆవేళ సాయంత్రం వారిద్దరికీ వారుణి దర్శనం లభించింది. ఇంగుశర్మ ఆ తరువాత నాలుగైదుసార్లు ఆమె దర్శనభాగ్యం సంపాదించుకొన్నాడు. తరవాత దామోదరభట్లు వచ్చినా రాకపోయినా సాయంకాలం అయ్యేసరికతనికి వారుణీ సందర్శనం ఒక పరిపాటిగా తయారయింది.

ఒకనాడు తెలవారుతూనే దామోదరభట్లు ఇంగుశర్మభవంతికి వచ్చేశాడు. ఒక్క వేడినిట్టూర్పు విడిచిపెట్టాడు

"ఏమీలాభం లేదయ్యా!"

"ఎందుచేత?" అన్నాడు ఇంగుశర్మ ఎంతో ఆత్రంగా.

"వారుణితల్లి శ్రీవిరాజితి ధాన్యకటకంలో కోటికి పడగెత్తిన ఐశ్వర్యవంతురాలట! వారుణి ధనప్రలోభానికి లొంగిపోయే సామాన్య వారకాంత కాదట!"

"చాలే నీ ప్రగల్భాలు! ధనంమీద మమకారం లేకపోతే ధాన్యకటకం విడిచిపెట్టి ఇక్కడికెందుకు వచ్చింది?"

"శ్రీవిరాజితి చివరికాలంలో గోదావరీతీరంలో ఉండాలని ముచ్చటపడిందయ్యా!"

"అప్పటినించీ ఇక్కడ కొంగజపంతో కాలక్షేపం చేస్తూందన్నమాట!"



# ★ గృహిణీ ప్రణయం ★

అని ఇందుశర్మ వెటకారంగా ఒక్క నవ్వు నవ్వాడు. దామోదరభట్టు రుస రుస లాడాడు:

"నేను చెప్పినవన్నీ వట్టి ప్రగల్భాలని కొట్టిపారేస్తావు. మొట మొదట ఆమె అంతటి అందగత్తె అంటే నా మాట కొట్టి పారేశావు తీరా నీకళ్లతో చూచిన తరువాత నిజమేనని ఒప్పుకున్నావు మాటమీద గౌరవం లేనివాళ్లతో ఏమి చెప్పినా లాభం లేదు."

ఇందు శర్మ మళ్లీ ఒక్క నిట్టూర్పు విడిచి పెట్టాడు:

"ధనం అక్కరలేకపోతే వేశ్య కావడం ఎందుకు? సలక్షణంగా ఎవరినైనా వివాహ మాడకూడదూ?"

"అంత వివాహ మాడవలసిన కర్మ ఏమి వచ్చింది? కంటికి నదరుగా ఉన్నవారి నెవరినైనా చేరదీస్తుంది. అతగాడేమన్నా అధికారం చలాయించబోతే అర్ధచంద్ర ప్రయోగం చేసి వీధిలోకి నెట్టివేస్తుంది!"

ఇందుశర్మ మళ్లీ ఇంకొక నిట్టూర్పు విడిచాడు.

"ఇన్నాళ్లనించీ ఎవరినైనా జేరదీసిందా?"

"ఏమో నాకేం తెలుస్తుంది. నే నెరిగినంతవరకు, ఇన్నాళ్లనించీ ఎవర్నీ జేరదీయలేదట!"

"ఎందుచేతనో!"

"ఎందుచేతేమిటి? ఆమెకు కావలసిన వాడు ముందుగా అందగాడై ఉండాలి. ఆ పైన ఐశ్వర్యవంతుడై ఉండాలి. ఆపైన వల్లకీ వాద్యంలో ఆమెను మెప్పించేవాడై ఉండాలి. ఇవన్నీ ఉన్నా ఆమె కళ్ళకు నచ్చాలి. ఏవం విధ శుభ లక్షణ సంయుక్తుడైనటువంటి వరుడు ఆమెకింతవరకు తటస్థపడలేదేమో!"

"చాలా చిత్రంగా ఉందే ఇదంతా?" అన్నాడిందుశర్మ.






"మరి ఏమిటనుకున్నావు వారుణి అంటే!" అని కవ్వించాడు దామోదరభట్టు.

ఈలోగా ఇందు శర్మకొక చిన్న ఆలోచన తట్టింది:

"ఆమె కోరిన శుభలక్షణాలన్నీ నాకు సరిగ్గా సరిపోయాయే!"

అని పకాలున నవ్వాడిందు శర్మ.

దామోదరభట్టు నిలదీసి అడిగాడు:

"నీ దగ్గర అందము, ఐశ్వర్యము ఉన్నాయి గాని వీణవాయించి వారుణిని మెప్పించ గలవా?"

"నాలుగురోజులు పట్టుబట్టి సాధకం చేశానంటే ఎలాంటి వారిచేతనైనా మెప్పు పొందగలను"

అది విని దామోదరభట్టొక్కమారుగా విరగబడి నవ్వాడు: "ఇన్నేళ్ళు వచ్చి ఇప్పుడు వీణ సాధకమా?"

అని ఇందు శర్మకేసి చూసి ఎంతో ఆప్యాయంగా చెబుతున్నట్టుగా ముఖం పెట్టి చిన్న సదుపదేశం చేశాడు.

"ఇంట్లో రంభలాంటి భార్య ఉండగా అనవసరంగా ఎందుకయ్యా నీకీ శృంగార చేష్టలు! నామాట విని మామగారిని ప్రాధేయపడి బాలచంద్రిక నిక్కడికి పిలిపించుకో! చెప్పినమాట విను!"

ఆ మాటతో ఇందుశర్మకు బాకుతో పొడిచినట్లయింది. దామోదరభట్టు తాను వేసిన సమిధ పనిచేసిందని లోలోపల సంతోషించాడు:

"ఇంత బతుకు బతికి భార్యను పంపించమని మామగారిని ప్రాధేయపడతాననుకున్నావా? చూడు వారంరోజులలో 'వారుణీ విజేత' అన్న బిరుదు సంపాదించితీరతాను"

"నీకంటె కొమ్ములు తిరిగిన వాళ్లు వెళ్ళినా చివరికామె దాసిదర్శనంకూడా కాలేదు! ఇది నీవల్ల జరిగేపని కాదు. నామాట విను! కాస్సేపు కళ్లుమూసుకొని మామగారిని ప్రాధేయపడు! లేకపోతే నీవే ఒకసారి ధాన్యకటకం వెళ్ళి బాలచంద్రికను చూచి రారాదూ?"

"అంతటి చిన్న చూపు చూచిన తరవాత మళ్ళీ మామగారి గుమ్మం తొక్కుతాననుకున్నావా?"

అని మండిపడ్డాడిందు శర్మ

దామోదరభట్టు మళ్ళీ నవ్వాడు. "సరేగాని ఈలోగా కాస్త వీణమీద త్రిస్థాయి సాధకం మొదలుపెట్టు. కాస్త చెయ్యి తిరుగుతుంది. ఆపైన వెళుదువుగాని వారుణీ విజయానికి!"

అని నెమ్మదిగా అక్కడినించి వెళ్ళిపోయాడు. తరవాత వారం పదిరోజుల దాకా ఇందుశర్మ రాత్రింబగళ్లు ఏపనిగా వీణ సాధకం చేశాడు.

ఒకనాడు చక్కగా వేషం సరిదిద్దుకొని వారుణీ దర్శనానికి బయలుదేరి వెళ్ళాడు. అంతకుముందే ఒక పరిచారిక ద్వారా తన గుణగణాలన్నీ ఆమెకు తెలియజేయించాడు.

వారుణి మేడమీదనించే అతని రాక గమనించింది. ఇందుశర్మ లోపలికి వెళ్ళగానే ఆ భవంతి భాగ్య భోగ్యాలు కళ్ళకు మిరుమిట్లు కలిగించాయి. అంతలో ఒక పరిచారిక అక్కడికి వచ్చింది. అంతేగాని వారుణి అక్కడికి రానేలేదు.

ఆ పరిచారిక అతనినెంతో ఆప్యాయంగా గౌరవించింది.

"మిమ్మల్ని గురించి మా అమ్మగారింతకు పూర్వమే కొంచెం విని ఉన్నారట! అయితే ప్రస్తుతం తీరిక లేక పోవడంవల్ల మన్నించవలసిందని చెప్పమన్నారు. వీలయితే రేపుసాయంత్రం ఒక్కమారిక్కడికి విజయం చెయ్యమన్నారు!"

అని ఎంతో మర్యాదగా ఒక కర్పూర తాంబూలం అతని చేతికందించింది.

మొదట పరిచారికను చూడగానే ఇందు శర్మకు గుండెల్లో రాయిపడింది "చివరికి దర్శనమైనా దొరకదు కాబోలు!" అని ఎంతో మథనపడ్డాడు.

కాని పరిచారిక రేపు విజయం చెయ్యవలసిందని చెప్పగానే అతని పంచ ప్రాణాలు వెంటనే లేచివచ్చాయి ఆమరునాడయినా దర్శనం దొరికి తీరుతుందని అతనికి కొంచెం ధైర్యం కలిగింది.

ఇందుశర్మ నెమ్మదిగా భవంతికి తిరిగి పోతూ "భయం లేదు వారుణి నా వలలో పడి తీరుతుంది"

అని తనకు తానే భరవసా చెప్పుకున్నాడు.

ఆ రాత్రి ఎంత సేపటికీ అతనికి నిద్రపట్టలేదు. రాత్రి తెల్లవారుతూ వీణ సాధనతోనే కాలక్షేపం చేశాడు

ఎప్పుడు సాయంత్రం అవుతుందో? ఎప్పుడు వారుణీ దర్శనం చేస్తానో! అని ప్రతిక్షణము వేచి, వేచిన ఇందుశర్మకు కొంత సేపటికీ సూర్యాస్తమయం కానట్టే కనిపించింది.

కొంత సేపటికి సూర్యాస్తమయం కూడా అయింది ఇందుశర్మ చక్కగా వేషం వేసుకుని వారుణీ భవనానికి వెళ్ళిపోయాడు

—సశేషం

# గృహిణీ ప్రణయం

## ప్రాచీన గాథాలహరి

పి. గణపతి శాస్త్రి

గత సంచిక తరవాయి

### 2

ఆ మరునాడుకూడా ఇందుశర్మకు వారుణి దర్శనం కాలేదు. కాని ఆమె పరిచారిక అతనినెంతో ఆప్యాయంగా ఆదరించింది. వారుణి వళ్ళమాలిన శిరోవేదనతో బాధపడుతున్నదనీ నాటికి మన్నించవలసిందనీ ఆ మరునాడు తప్పక విచ్చేయవలసిందనీ ప్రార్థించింది. ఇందుశర్మ ఉసూరుమని తిరిగి వచ్చివేశాడు. కాని ఆ మరునాడైనా వారుణి దర్శనం దొరకకపోదనీ కేవలం దురదృష్టంవల్లనే ఆనాడు దర్శనం కాలేదనీ అనుకొన్నాడు. ఇంటికి తిరిగివచ్చి ఆ విషయం కొంచెం చూచాయగా దామోదరభట్టుతో అన్నాడు. దామోదరభట్టు వ్యర్థంగా నవ్వాడు. "నేను చెప్పలేదటయ్యా! ఆమె దర్శనం దొరకదని. ఇంకొనయం నీ కామె దాసీ దర్శనమైనా దొరికింది. చాలా మందికి ఆమె గుమ్మంలో అడుగు పెట్టడానికి కూడా ఆస్కారం కలగలేదు!"

అయినా ఇందుశర్మ అధైర్యపడలేదు!

"చూడు! రేపు వారుణితో ముఖాముఖీగా ప్రసంగించి తీరతాను!"

"ఏమో నాకు నమ్మకం లేదు సుమా! ఎందుకీ అప్రతిష్ఠవ్యవహారం! నా మాట విని తిన్నగా ధాన్యకటకానికి వెళ్ళిపో!"

అలాగ సదుపదేశం చేసినకొద్దీ ఇందుశర్మ మరింత పట్టుదలతో పనిచేస్తాడని దామోదరభట్టుకు తెలియకపోలేదు. అందుకనే అతనిలాంటి సదుపదేశం చేశాడు. ఇందుశర్మవంటివాళ్లు కొంచెం దుర్వ్యసనాల్లోపడితే ఆ దుర్వ్యసనాల దుర్వ్యయాల ఆసరాతో దామోదరభట్టు తన సంసారయాత్ర సాగించుకొంటూ ఉంటాడు. కనకనే అతనికి ఇందుశర్మ బాగా పెడదారి పట్టేదాకా కంటికి కునుకు పట్టలేదు. ఇంతవరకు వచ్చిన తరవాత ఈ వారుణీవ్యవహారం అంతు చూసి తీరాలని అతడు గట్టిగా సంకల్పించాడు. అందువల్ల ఎంతో హితైషిలాగే నటిస్తూ ఆ విధంగా హితోపదేశం చేశాడు. అనుకున్నట్టుగానే ఇందుశర్మ మరింత తాడుబారిపోయాడు.

"చూడు వారుణి వ్యవహారం కొంచెం చెవినిపడితేగానే బాలచంద్రిక 'సహేంద్ర తక్షకాయస్వాహా!' అన్నట్టుగా తండ్రిగారిని వెంటబెట్టుకుని మరునాటికల్లా ఇక్కడికి వాలిపోతుంది!"

అని తన బుద్ధిచాతుర్యానికి తానే మురిసిపోతూ ఒక్క చిరునవ్వు చిందించాడు దామోదరభట్టు 'ఆఁ చూదాంలే' అని దప్పరించేశాడు.

"దానికేంలే. ఎందుచేతనో వారుణి నిన్న మొన్న మొగాలు తిప్పింది గాని నీకీ పాటికి దేవిడీ మన్నా జరిగితీరవలసిందే. బహుశః రేపటితో నీ కా సత్కారం జరిగిపోతుందనే నా నమ్మకం."

"అదేదో నేను చూస్తానుగా!" అన్నాడిందుశర్మ. ఆనాటి సాయంత్రం కూడా యథాప్రకారంగా వారుణి భవనానికి బయల్దేరాడు.

మొట్టమొదట వారుణిని మేడమీద చూచినప్పటినించీ అతని పాదాలప్రయత్నంగా అటువైపే సాగిపోయేవి. దూరందూరంగానైనా వారుణి ముఖం కనబడక ఒక్కమారు కంటబడగానే అతని హృదయంలో ఏదో నూతన చైతన్యం ప్రవహించినట్టుండేది. కావ్యగోష్ఠిలో నాయికా నాయకులు విరహవర్ణనలు విని అతడవ్వన్నీ వట్టి అభూతకల్పనలనీ అతిశయోక్తులనీ కొట్టి పారవేసేవాడు. ఇప్పుడా వర్ణనలన్నీ అతనికి కేవలం స్వానుభవోక్తులుగా స్ఫురించాయి. ఆనాటి కానాటికతని ఉత్కంఠ పిచ్చిపెరిగిపోయింది. ఎలాగైనా వారుణి నొక్కమారైనా చూడనిదే అతనికిక నిద్ర పట్టేది కాదు. గాఢనిద్రలోకూడా ఆమె ముఖప్రతిబింబం అతని హృదయంలో అలవోకగా మెరుస్తున్నట్టే ఉండేది.

వారుణీభవంతి గుమ్మంలో అడుగు పెడుతూంటే అతని హృదయం గట్టిగా కొట్టుకుంది.

అయితే ఆనాటి సాయంత్రమే అతనికి వారుణీ దర్శనం దొరికింది. ఆమె అతని కెదురుగా ఎంతో ఠీవిగా ఒక రత్నకంబళం మీద కూర్చుని నిశ్చల దృష్టితో అతనివైపు చూచింది. దీపకాంతిలో ఆమె ముఖంమీది సరిగంచు మేలిముసుగొక సన్నని పైడివలలా కదిలింది. ఆమె వర్తుల విశాల నేత్రాలా మేలి ముసుగులో వలలోపడిన మీనుల్లా మెరిశాయి. కర కంకణాలు, కర్ణతాటంకాలు, కంఠహారాలు దీపకాంతులలో ధగధగా మెరిసిపోయాయి.

మొదటి చూపులోనే 'ఎంతటి అందగత్తె' అనే భావం అతని హృదయంలో దూసుకుపోయింది. పరిచారిక లతనికి కర్పూర తాంబూలాదులందించి ఎంతో మర్యాద చేశారు.

వారుణి గడిచిన రెండు రోజులలోను ఆశాభంగం కలిగించినందుకు మన్నించవలసిందనైనా అనలేదు. ఒక చిరునవ్వు నవ్వింది.

"మీ విద్వత్తు విషయం కొంచెం మా దాసి చెప్పగా విన్నాను. నేటికిలాగ మీ వీణావాద్యం వినే భాగ్యం కలిగింది."

ఆమె వినబడీ వినబడనట్లుగా ఒదుగులుపోతూ మాట్లాడింది. 'వారకాంతలిలాగే అతి ముగ్ధత్వం నటిస్తారు కాబోలు' అనుకున్నాడిందుశర్మ.

అతడింతకు పూర్వం పేరుమోసిన గణికలను గురించి కొంచెం కర్ణాకర్ణిగా విన్నాడు. ధనాశతో వారిని వశపరుచుకోవడం చాలా కష్టం. మహామంత్రులు రాజబంధువులు, సేనాధినాయకులు మొదలైన మహామహులకే వారి సౌందర్యం దక్కించుకునే అదృష్టం కలుగుతుంది. వారుణికూడా కోవకు చెందిన వారకాంతే కావచ్చునని అతడూహించాడు. కాని ఆమె ఠీవి, అందం చూచిన ఉత్తరక్షణంలో ఆ రాజవేశ్యలందరు ఆమె కాలిగోటికి కూడా సరిపోలరని అనిపించింది.

అంతలో ఒక దాసి వీణ తెచ్చి అతనిముందుంచింది. ఇందుశర్మ శ్రుతులు సరిచేశాడు. అతని వేళ్ళు వీణతీగలపై పరుగులు పెట్టటం మొదలు పెట్టాయి. క్రమంగా ఆ పరిసరాలలో అంతటా వీణాఝుంకారాలు, అగరు ధూపమాలికలు అల్లిబిల్లిగా అలుముకుపోయాయి.

# ★ గృహిణీ ప్రణయం ★

అలాగ రెండుమూడు గడియల వరకు అతని వీణా వాద్యం సాగిపోయింది.

ఇందుశర్మ తన యావచ్ఛక్తి వినియోగించాడు. ఆమె మెప్పు పొందవలెనని ఎంతో తహతహలాడిపోయాడు. కొంచెం సేపటికామె మెచ్చుకుంటున్నట్టుగా తలపంకించింది. అంగుళం ఆమె మేలిముసుగు కొంచెం కదిలింది. ఆమె విశాల నేత్రాలు నిజస్వరూపంతో అతని కెదురుగా ప్రత్యక్షమైనాయి. అంతలోనే ఆమె మళ్ళీ తన మేలిముసుగు సవరించుకుని అతని గానాస్వాదనంలో పడింది.

కొంత సేపటికతని వీణాగానం ముగిసింది. అంతలో ఒక పరిచారిక రత్నాలు పొదిగిన ఒక ముంజేతి కడియం బంగారు పళ్లెరంలో పెట్టి అతి మర్యాదగా అతని ముందుంచింది. అతడది చూచి నిర్ఘాంతపోయాడు.

"మా పూర్వులెందరో వైణిక విద్వాంసుల నాదరించి విద్వత్పోషకులనే మహాప్రసిద్ధి వహించారు. అంతేనేగాని ఒకరివల్ల బహూకృతులు పొందే ఆచారం మాయింటా వంటా లేదు. ఎందుకనా కీబహుమానం. అంతా చేస్తే ఇది వారుణి కటాక్ష వీక్షణా లేశంతో కూడా సరిపోలదు."

అని అది స్వీకరించడం తనకిష్టం లేనట్టు సూచించాడు.

"వారుణీ కటాక్ష వీక్షణం వల్లే మీకీ మహా గౌరవం కలిగింది. దయచేసి స్వీకరించండి. ఇలాగ తిరస్కరించడం మర్యాదేనా?"

అని ఆ పరిచారిక మళ్ళీ బలవంతపెట్టింది.

వారుణి కొంచెం తలవంచి క్రీగంటితో అతనివైపు చూచింది.

"శ్రీమంతులైన మీవంటి విద్వాంసులకు మేమేమి బహూకరించగలం? అయినా చంద్రునికిది ఒక చిన్న నూలుపోగన్నట్టుగా స్వీకరించండి!"

అని స్వయంగా ఆ ముంజేతి కడియం అతని చేతికి అలంకరించింది. ఆమె హస్తస్పర్శతో ఇందుశర్మకిక ఒంటిమీద స్పృహతప్పిపోయింది. ఆపైన ఆమె 'ఇందుశర్మ' అనే పదం శ్లేషించి 'చంద్రునికొక నూలుపోగ'ని చమత్కరించింది! ఎంతటి నెరజాణ!

తరవాత అతడింటికి బయలుదేరాడు. వారుణి వీధిగుమ్మందాకా వచ్చి అతనెంతో ఆప్యాయంగా సాగనంపింది. అంతేగాని మాట వరసకైనా మళ్లీ ఒకమారు విచ్చేయవలసిందని ఆహ్వానించలేదు. అతడా ముంజేతి కడియం తడిమి చూచుకొని ఒక్క నిట్టూర్పు విడిచి తన భవంతికి వెళ్లిపోయాడు.

౨

ఆ మరునాటి ఉదయమే దామోదరభట్టు ఇందుశర్మ భవంతికి బయలుదేరాడు. ఇందుశర్మ కానాటి రాత్రి అంతా నిద్రపట్టలేదు. వారుణి స్వయంగా తన చేతితో అతని ముంజేతికి ఆ కడియం అలంకరించింది. అయితే ఏమిలాభం? ఆ బహూకృతితో అతనికిక వారుణీ భవంతికి వెళ్లే అవకాశం కాస్తా చెయ్యిదాటిపోయింది. ఇక మళ్లీ అక్కడికి వెళ్లడానికతనికి దారిదొరకలేదు. ఆ మథనతోనే అతనికా రాత్రి అంతా నిద్రపటలేదు. ఆపైన దామోదరభట్టతని దగ్గిరికి వచ్చి సాధిక్షేపంగా ఒక విషపు నవ్వు నవ్వి గట్టిగా కవ్వించాడు.

"ఏం సరిగ్గా నేను చెప్పినట్టే జరిగిందా? అక్షరాలా అంతే జరుగుతుందిలే!"

ఏమిటయ్యా! నువ్వనేది? ఇదుగో! ముంజేతికి రత్నకంకణం బహూకరించింది వారుణి చూసుకో!"

అన్నీ మళ్ళీ కవ్వించాడిందుశర్మ. అది చూచి నిలువునా నిర్ఘాంతపోయాడు దామోదరభట్టు.

"ఇది నిజంగా నీ విద్వత్తుకోసమే బహూకరించిందా?"

"కాకపోతే ఏమిటనుకున్నావు!"

అని మళ్లీ కవ్వించాడిందుశర్మ. అయినా అతనికే అది తన విద్వత్తు చూచి చేసిన బహూకృతి అనే నమ్మకం కలగలేదు. అతడానాటి రాత్రి జరిపిన వీణాగోష్ఠి మొత్తం మీద బాగానే ఉంది. గాని అంత రత్నకంకణం బహూకృతి చెయ్యవలసినంత ప్రశంసనీయంగా లేదు. ఆ సంగతి ఇందుశర్మకు తెలియకపోలేదు. దామోదరభట్టు కాసంగతి అంతకు పూర్వమే తెలుసును. భట్టు బాగా ఆలోచించి మళ్లీ అడిగాడు "ఈ బహుమానానికేమిగాని నిన్ను మళ్ళీ రమ్మని ఆహ్వానించిందా?"

ఇందుశర్మకు తన పరాజయం అంగీకరించక తప్పలేదు! మళ్ళీ ఆహ్వానించలేదని వాచా అంగీకరించాడు. దామోదరభట్టు మళ్ళీ వెటకారంగా నవ్వాడు.

"నేను చెప్పలేదూ! ఆ కడియం చేతికి తగిలించి చల్లచల్లగా నిన్ను గెంటివేస్తున్నానని చెప్పింది. అంతే. నేను చెప్పలేదూ? నా మాటవిని ఇప్పుడైనా మామగారి కాళ్ళమీద పడు!"

అని అలాగే పకపక నవ్వుతూ అక్కడినించి నిష్క్రమించాడు.

ఆ ఎత్తిపొడుపుతో ఇందుశర్మ గుండె రక్తం కళ్లకెక్కింది. అయినా అతను నిరుత్సాహ పడలేదు. ప్రతిరోజూ సూర్యాస్తమానం కాగానే చక్కగా ముస్తాబై వారుణి భవంతిముందు అటూ ఇటూ పచారులు సాగించేవాడు. ఒకనాటి సందెవేళ తలవని తలంపుగా అతనికామె చిరునవ్వు సందర్శించే భాగ్యం కూడా కలిగింది. దానితో అతనికి మళ్లీ ధైర్యం కలిగింది.


వెంటనే ఒక పరిచారికను వారుణి భవంతికి పంపించాడు. తనకు వారుణి వీణాగానం వినవలెనని ఉన్నదని ఆమె చేత చెప్పించాడు. ఆ పరిచారిక వెళ్లిన కొంత సేపటిలోనే తిరిగి వచ్చింది.

"ఆ అమ్మగారే మీ వీణాగానం ఇంకొకమారు వినవలెనని కుతూహలపడుతున్నారట! రేపు కౌముదీ మహోత్సవం గదా! రాత్రికి తప్పకుండా విచ్చేయవలసిందని కోరుతున్నారు."

అని వారుణి సందేశం అతనికి వినిపించింది.

ఆ మరునాడే పుష్య పూర్ణిమ. ఇందుశర్మ సూర్యాస్తమయం కాగానే చక్కగా వేషం వేసుకొని చాటుచాటుగా వారుణి భవంతికి వెళ్ళిపోయాడు.

ఆనాటి రాత్రి వారుణి ఇందుశర్మ



ఏకాంతంగా కూర్చున్నారు. అతని వీణా వాద్యం ఆ రాత్రి బాగా రక్తి కట్టింది.

వారుణి ఆ గాన తన్మయతలో లీనమై రెప్పవాల్చకుండా అతనివైపే చూచింది. వీణాగోష్ఠి ముగిసి పోగానే ఎందుకు చేతికి ఇంకొక రత్న కంకణం బహూకరించబోయింది. కాని ఇంగుశర్మ ఆ బహూకృతి అంగీకరించలేదు. ఆమె అతని హృదయ భావం గ్రహింపకపోలేదు. కాని ఏమీ ఎరగనట్టే మళ్ళీ అతనికో రత్న కంకణం బహూకరించబోయింది. అతడి గత్యంతరం లేక ఆమె పాదాలపై వాలిపోయాడు. ఆమె ఎంతో ఆప్యాయంగా అతనిని లేవనెత్తింది.


అసలే హేమంతం. ఆపైన పుష్యపౌర్ణమి. ఆపైన వీణాగాన సమ్మోహంతో వారిద్దరి హృదయాలు మత్తెక్కిపోయాయి. ఇక ఏమి కావాలి? ఆనాటంత్రితో ఇంగుశర్మ మానవానందానికి అవధి అందుకొన్నానని ఎంతో మురిసిపోయాడు. అటు పిమ్మట ఆ రాత్రి అతనికి శరీరంమీద స్మారకమే తప్పిపోయింది. నాటిరాత్రి అంతా అతనికి ఏదో విచిత్రమైన అనురాగ మహేంద్ర జాలం జరిగిపోయినట్లనిపించింది.

ఆ వేళతోనే అతనికి ప్రప్రథమంగా వేశ్యా ప్రసంగపరిచయం కలిగింది. అంతగా సాహసించినా అతని హృదయంలో ఇంకా అప్రతిష్ఠ భయం తొలిగిపోలేదు. అంగుచేతి మరునాడు తెల్లవారగట్లే లేచి, అతికష్టం మీద వారుణి గాఢాశ్లేషబంధనం విడిపించుకొని, రెండో కంట వాడికి కనబడకుండా చాటుమాటుగా ఇంటికి చేరుకున్నాడు. ఆ నాటంతా అతని హృదయం గడిచిన రాత్రి ఆనందానుభూతిలోనే ఓలలాడింది.

౯

మరునాడిందు శర్మ మళ్ళీ వారుణి భవనానికి బయలుదేరాడు. ఈసారి వారుణికి బహూకరించడానికని కొన్ని అమూల్యమైన ముత్యాల హారాలు, మణినూపురాలు తీసుకుపోయాడు. వారుణి అంతకు పూర్వమే శయ్యాగారంలో అతని కోసం ఎదురు తెన్నులు చూస్తోంది. దీప కాంతిలో మేలిముసుగులో తళతళలాడే ఆమె నేత్ర సౌందర్యం చూచి క్షణకాలం అతడలాగే విస్తుపోయి నిలుచున్నాడు. తరవాత స్వయంగా తన చేతులతో ఆ రత్ననూపురాలామె పాదాల కలంకరించాడు. తనివిదీరా ఆమె రెండుపాదాలు ముద్దుపెట్టుకున్నాడు. లేచి నిలబడి ఆమె మేలిముసుగు కొంచెం తొలిగించాడు.

"నీ వంటి మహా సౌందర్యవతిని నేనింతకు పూర్వం ఎక్కడా కనీవినీ ఎరుగను!"

# ★ గృహిణీ ప్రణయం ★

అని ఆమె అరుణాధరం ముద్దుపెట్టుకో బోయాడు అంతలో వారుణి తనముఖం అన మరి ఒక పక్కకు తిప్పివేసింది

"ఆఁ ఈ ఇచ్ఛకాల కేమి లెండి!"

"ఇచ్ఛకాలు కావు నిజమే వారుణీ!"

అని ఇందుశర్మ మళ్ళీ ఆమె పెదవి ముద్దు పెట్టుకోబోయాడు మళ్ళీ ఆమె ముఖం తిప్పి వేసింది

"ఊరుకోండి! నేను చంద్రరేఖకన్న అందగత్తెనా? ఎందుకీ ఇచ్ఛకాలు!"

"నీకాసంగతి ఎవరు చెప్పారు?" అని నిర్ఘాంతపోయాడింగుశర్మ

"ప్రత్యేకంగా ఒకరు చెప్పాలా? నేను మీ వ్యవహారాలన్నీ ఒక కంట గమనిస్తూనే, ఉన్నాను"

"అయితే చాలాకాలంనించే నామీద కన్ను వేశావన్నమాట!"

"అవును!"

"అయినా ఎంత బెట్టుసరిచేశావు? నీ వెంతటికైనా తగుదువు" అన్నాడింగుశర్మ

"మాట తప్పించాలని చూస్తున్నారా? ముందుగా చంద్రరేఖ సంగతి చెప్పండి ఆమె నాకన్నా అందగత్తెనా?" అని మళ్ళీ నిలదీసి అడిగింది వారుణి

"ఆమె నీ కాలిగోటికి కూడా సరిపోలదు! మా ఆవిడ ఇంట్లో లేనప్పుడేమిటో చక అప్పుడప్పుడామె నృత్యం చూడడానికి మాత్రమే వెళ్లేవాణ్ణి అంతే అంతకన్నా నేనేపాపము ఎరగను లోకులు కాకులు పదిమంది పది విధాలుగా నీలాపనిందలు పుట్టించారు దానికి నేనేమి చెయ్యను"

వారుణి మళ్లీ అడిగింది,

"ఓహో! అలాగా! మీ ఆవిడ ఇంట్లో ఉన్నపుడు మీరెప్పుడు చంద్రరేఖ ఇంటికి వెళ్ళలేదా?"

"ఏం అంతపరీక్షగా అడుగుతున్నావు?"

"అడగకూడదా? అంతగా అడగకూడని ప్రశ్న అయితే సమాధానం చెప్పనక్కర లేదులెండి"

అని వారుణి బుంగమూతి పెట్టుకుని కూర్చుంది ఇందుశర్మకిక సమాధానం చెప్పక తప్పలేదు

"అంత చెప్పకపోవడానికేముంది? ఆ రోజుల్లో కూడా ఆమె నృత్యం చూడాలని ఒకటి రెండుసారులు వెళ్ళానేమో అప్పుడైనా ఇంటలో కాలక్షేపం కాకే వెళ్ళాను అంతే"

వారుణి మళ్ళీ అడిగింది

"ఇంట్లో కాలక్షేపం కాకపోవడమేమిట? మీ భార్య మీరంటే అంత ఆప్యాయంగా ఉండదా?"

"ఉండకేమి? నన్ను ఒక్క క్షణంకూడా విడిచిపెట్టి ఉండలేదు"

"లేకపోతే ఆమె అంత సౌందర్యవతి కాదేమో!" మళ్లీ అడిగింది వారుణి

"కాకేమి ఆమె అందగత్తెలలో లెక్క!"

"అయితే మీకింట్లో కాలక్షేపం కాకపోవడమేమిటి చెప్మా! అంతగా విద్యావంతురాలు కాదా?"

"కాకేమి? కొద్దో గొప్పో వీణకూడా వాయించగలదు" అన్నాడిందుశర్మ అంటీ అంటనట్టుగా

"అయినా మగవారికిల్లా లెంతటిదైనా రుచించదులెండి!"

అని వారుణి ఒక్క నవ్వు నవ్వింది తన ఇల్లాలిపై ఆమెకంతటి జాలికలగడానికి సరియైన కారణమేదీ ఇందుశర్మకు తెలియలేదు అది ఒక రకమైన నెరజాణతనం కావచ్చునని అనుకున్నాడు

"నీవు చాలా ప్రజ్ఞావంతురాలివే!"

"ఎందుచేతో?"

"వారకాంత లెవరైనా పరసుల భార్యలపై జాలిపడతారా! నీ ప్రజ్ఞ దీనితోనే తెలిసింది"

అని కొంటెగా ఒక చిన్ననవ్వునవ్వాడు.

"అయితే నన్ను సామాన్య వారకాంత కిందే జమకట్టి వేశారన్నమాట కొంచెం చనువిస్తే వారకాంతకిది ఇంతేలెండి!"

అని వారుణి మళీ బుంగమూతి పెట్టింది

ఇందుశర్మ తిరిగి ఆమెను కాళ్లా వేళా పడి బతిమాలుకొన్నాడు వారుణి మళ్లీ ఎంతో ఆప్యాయంగా అడిగింది

"మీ ఇంటి ఆవిణి ఒకసారికళ్లారా చూడాలని ఉంది నాకొకమారు చూపిస్తారా?"

"ఎందుకో?"

"మీ వంటివారికి గృహిణి కావడానికెన్ని నోములునోచిందో ఆ ఇల్లాలు! ఆమె ఎలాగ ఉంటుందో ఒక్కమారు చూడాలని ఉంది"

"అన్నీ మంచిగుణాలే గాని అస్తమానం రుసరుసలాడుతూంటుంది"

"ఎందుకని?"

"నేను కొంచెం ఇంటికి ఆలస్యంగా వస్తానని నామీద వలమాలిన అనుమానం"

"అవును మరి! మీ రేమైనా సామాన్యులా? ఆమె ఇప్పుడెక్కడ ఉందో?"


"ధాన్యకటకంలో"

"ఆమె పేరు?"

"బాలచంద్రిక"

"మాదీ పూర్వం ధాన్యకటకమే ఆమెనెక్కడో చూచినట్టున్నాను పేరుకూడా విన్నట్టేఉంది"

అని వారుణి ఒక్క నిమిషం సీరియస్‌గా ఆలోచించింది ఇందుశర్మకా ప్రస్తావనతో బాలచంద్రిక సంగతి బాగా జ్ఞాపకం వచ్చింది అతనికికూడా వారుణి నెక్కడో చూసినట్టే స్ఫురణ కలిగింది

చర్మపు బాధలకన్నిటికి

"సైబాల్"

చర్మవ్యాధులన్నిటిని శీఘ్రంగా నివారణచేసి, విష క్రిమి నాశనియై త్వరితంగా కుదుర్చుటలో "సైబాల్" ప్రసిద్ధికెక్కింది కురుపులు, గజ్జి, ఎక్జిమా, స్కాబిస్, పొంటిమలు, తామర, కాలిపగుళ్లు, వ్రణములు, మొదలైన వాటిని కుదుర్చడంలో అద్భుతంగా పనిచేస్తుంది

బిడ్డల ఆరోగ్యమునకు ప్రసిద్ధిచెందినది

"రమణీస్ బేబి గ్రైప్"

తయారుచేయువారు

ది సౌత్ ఇండియన్

మాన్యుఫాక్చరింగ్ కంపెని, మధుర.

డిస్ట్రిబ్యూటర్లు

సీతారామ జనరల్ స్టోర్సు ఏజెన్సీస్

విజయవాడ, సికింద్రాబాద్.

బరంపురం (గంజాం), బొంబాయి బెంగుళూరుసిటీ



"నిన్నెక్కడో చూచినట్టున్నానే"

అని తదేకదృష్టితో ఆమె వైపు చూచాడు

"ఎప్పుడైనా మీ మామగారింటికి వచ్చినపుడు ధాన్యకటకంలోనే చూచి ఉంటారు అంతే"

## ౧౦

అని వారుణి నెమ్మదిగా మేలిముసుగు పూర్తిగా ముఖంమీదికి లాగబోయింది కాని అంతలో ఇందుశర్మ ఆమె మేలిముసుగు పూర్తిగా తొలగించి పరీక్షగా ఆమె చెక్కిలికేసి చూచాడు

"ఇదేమిటి కుడి చెక్కిలిమీద ఈ పుట్టుమచ్చ! నీవు నిజంగా బాలచంద్రికవే!"

అని ఇందుశర్మ అలాగే శిలాప్రతిమలా నిర్ఘాంతపోయాడు

వారుణి తలవంచింది "ఏం మీ బాలచంద్రికకే గాని ఇంకెవరికీ కుడి చెక్కిలిమీద పుట్టుమచ్చ ఉండకూడదా?"

ఇందుశర్మ మళ్ళీ కొంచెం పరిశీలనగా ఆమె అధరం కిందిభాగం పరిశీలించాడు

"ఇదిగో కింది పెదవి కింద కూడా ఇంకొక చిన్న పుట్టుమచ్చ ఉందే! నీవు ముమ్మాటికీ బాలచంద్రికవే! నేను నిన్ననే కొంచెం అనుమానించాను!" అని మళ్ళీ నిలువునా నిర్ఘాంతపోతూడు వారుణి తలవంచి కాలిబొటనవేలితో నేలమీద రాసింది

"అవును మీరన్నట్టు నేను నిజంగా బాలచంద్రికనే! ఏం అయితే?" అని వంచిన తల మళ్ళీ పైకెత్తలేదు ఇందుశర్మ ఆమెకు కొంచెం దూరంగా తొలగిపోయాడు

"ఇదేమిటి? బాలచంద్రికా! నీ విన్నాళ్ళనించీ పుట్టింట్లో లేవా? అయితే ఈ బుద్ధి నీకు స్వయంగానే పుట్టిందా? లేకపోతే ఎవరైనా బోధించారా?"

"ఏ బుద్ధి?"

"ఈ వేశ్యావృత్తి అవలంబించాలనే బుద్ధి?"

"కొంత నాకూ తోచింది. ఆ పైన విజ్జిక కూడా బాగా ప్రోత్సహించి అన్నివిధాలా సాయం చేసింది"

"విజ్జి కూడా ఈ ఇంట్లోనే ఉందా? నాకెప్పుడూ కనబడలేదే!"

"నేనే కనబడవద్దని చెప్పాను నా మాట మీద నమ్మకం లేకపోతే కొంచెం మేడ దిగి లోపలికి వెడితే మీకే కనబడుతుంది"

ఆ మాట వినగానే ఇందుశర్మ కేదో స్ఫురించింది తొందర తొందరగా మేడ మెట్లు దిగి భవంతి లోపలికి వెళ్ళిపోయాడు

బాలచంద్రిక చెప్పినట్టుగానే విజ్జిక లోపల ఒక మూలగదిలో కూర్చుని కునికిపాట్లు పడుతూంది ఇందుశర్మను చూడగానే ఆమె తటాలున లేచినిలబడింది

బాలచంద్రిక కూడా నెమ్మదిగా అడుగులు వేసుకుంటూ అతని వెంట వెళ్ళింది ఒక అరగడియసేపలాగే నిలబడింది మళ్ళీ ఇందుశర్మతిరిగివచ్చే సందడి విని నెమ్మదిగా శయ్యాగారంలోకి వెళ్ళిపోయింది ఇందుశర్మ కలకల నవ్వుతూ ఆమె దగ్గిరికి తిరిగి వచ్చాడు.

"నాకు విజ్జిక అంతా చెప్పివేసిందిలే! నీవు వేశ్యావృత్తి అవలంబించనే లేదట! ఎంత నాటకం ఆడావు!" అని ఎంతో ఆప్యాయంగా ఆమెను కౌగలించుకోబోయాడు ఆమె రుస రుసలాడుతూ అతనికి దొరక్కుండా దూరంగా తొలగిపోయింది

"విజ్జిక చెప్పినట్లిన్నాళ్ళనించీ మీ సంగతి కనుక్కోవడంకోసమే ఈ నాటకం అంతా ఆడాను కాని ఇక ఈ క్షణంనించీ నిజంగా వేశ్యావృత్తే అవలంబించాలని నిశ్చయించాను తెలిసిందా?"

"ఇదేమిటే ప్రళయం! ఎందుచేత?"

"నేను వారుణి ననుకొని మీరు నా మీద కనబరచిన ఆప్యాయత తలుచుకుంటే నాకీ గృహిణీధర్మం కంటే వేశ్యావృత్తే మంచిదనిపించింది! అందుచేత! తెలిసిందా!"

ఆమె మాటల ధోరణి పరిశీలిస్తే ఇందుశర్మ కామె అన్నంతపనీ చేసితీరుతుందని భయం వేసింది ఆ విషయం తలచుకోగానే అతని గుండె దడదడ లాడింది ఇందుశర్మ భార్య, కార్తికేయశర్మామాత్యుని కోడలు ఇకనించీ వారకాంతగా మారిపోతుంది ఆ సంగతి నలుగురికీ తెలిస్తే అతడిక తల ఎత్తుకు తిరగగలడా? అంతేనా ఎందుకు? అసలిక జీవించగలడా? వెంటనే విషం తాగి ప్రాణపరిత్యాగం చెయ్యవలసిందే! అందుచేత ఎల్లాగైనా బతిమాలి బామాలి ఆమెను నెమ్మదిగా ఇంటికి తీసుకు పోవాలని అనుకొన్నాడు పైగా ఆమెమీద అప్యాయత కూడా తోచింది చేతులు పట్టుకొని ఎంతో దీనంగా బతిమాలుకొన్నాడు ఐనా ఆమె తనపట్టు విడవలేదు. ఇక గత్యంతరం లేక కాళ్ళమీదపడ్డాడు

"బాలచంద్రికా! నావల్ల పెద్దఅపరాధమే జరిగిపోయింది నేనిక ఎప్పుడూ ఇలాంటి అసహ్యపు పనులు చెయ్యను నన్ను మన్నించు" అని అతి దీనంగా ఆమె ముఖం వైపు చూచాడు

"ఇప్పుడిలాగే కాళ్ళావేళ్ళాపడి బతిమాలుకుంటారు! తీరా ఇంట్లో అడుగుపెట్టగానే నేనెందుకు కొరగాని వట్టి భార్యనై ఊరుకుంటాను నే నేదైనా ముచ్చటపడి మాట్లాడితే మీకూరికే విసుగు, చిరాకు బయలుదేరతాయి అదేమండీ అంటే పోతే పుట్టింటికిపో! అని బెదిరిస్తారు! నాకీ ఈ పడింపులన్నీ పడవలసిన అవసరమేముంది నన్నింక బలవంత పెట్టకండి! వెళ్ళండి!" అని కసిరి కొట్టి అతని పట్టువిడిపించుకొని ఇంకా కొంచెం దూరంగా తొలగిపోయింది ఇందుశర్మ లేచి నిలబడి మళ్ళీ బతిమాలుకొన్నాడు

"కాళ్ళావేళ్ళా పడి బతిమాలుకొన్నా ఇలాగ ఈ పడించి వెయ్యడం నీకు ధర్మమేనా? ఇంక నావల్ల ఏదైనా కొంచెం తప్పు జరిగింది అంటే వెంటనే నీ ఇష్టం వచ్చిన శిక్ష విధించు భరిస్తాను సరిగదా!"

అని మళ్ళీ ఎంతో దీనంగా ఆమె వైపు చూచాడు

"శిక్ష వెయ్యడానికి నేనెవర్ని? ఏమన్నా కొంచెం తేడావస్తే ఇక నా ఇష్టం వచ్చినట్టుంటాను సరేనా?"

"సరే!"

"అయితే పదండి వస్తాను" అని బాలచంద్రిక లేచి వెళ్ళబోయింది అంతలోనే ఆమెకేదో స్ఫురించింది

"మీరు నన్నేదో మాయచేస్తున్నారు. నేను మీతో రాను గాక రాను!"

అని అక్కడే చతికిలబడి పోయింది

"పోనీలే! అసలు నేనిక ఇంటికే వెళ్ళను! ఇక రాత్రింబగళ్ళిక్కడే తిష్ఠ వేస్తాను. ఇదీ బాగానే ఉంది ఇదీ నాయిల్లేగా!"

అని ఇందుశర్మ ఆమెకేసి చూచి కొంచెం కొంటెగా నవ్వాడు బాలచంద్రికకు వెంటనే ఆ మాటకు సమాధానం తోచలేదు ఒక్క క్షణం ఆలోచించి సూటిగా ఎత్తిపొడిచింది

"అవును! ఊళ్ళో ఉన్న ఇళ్ళన్నీ మీ ఇళ్ళే! అందుకనే కాపురం ఇంతదాకా వచ్చింది"

అని అలవోకగా నవ్వింది ఇందుశర్మ తన తప్పిదం గ్రహించుకొన్నాడు

"అపరాధం! అపరాధం! ఇది నాయిల్లు కాదు నీయిల్లే! దిక్కులేనివాడికీ ఒక్క రాత్రికీ కొంచెం ఆశ్రయం ఇప్పించు" అని మళ్ళీ ఆమెకాళ్ళు పట్టుకోబోయాడు

"చాల్లెండి! అయినదానికీ కానిదానికీ ఇదొక కొత్త విద్య నేర్చుకున్నారు!" అని ఆమె అతనికందకుండా తప్పించుకు పోయింది

ఇందుశర్మ ఆ మరునాడు తెల్లవారకుండానే లేచి బాలచంద్రికను, విజ్జికను వెంటబెట్టుకుని చాటుమాటుగా తన భవంతికి వెళ్ళిపోయాడు

—సమాప్తం

వైటోడెంట్
దంతక్రిములను
సంహరించే పండ్లపొడి
శ్రీనివాస కెమికల్ వర్క్స్
లిమిటెడ్, మద్రాసు-౧౦.